# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

గురువారం

08.01.2026


## సి. ఏం సహాయ నిధి పేదలకు ఎంతో అండ

- ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కర్

**నీలగిరి వార్త నారాయణ ఖేడ్ జనవరి 7 :**

సీఎం ఆర్ ఎఫ్ సహాయ నిధి పేదలకు ఎంతో అండగా ఉంటుందని ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ శెట్కర్ అన్నారు. బుధవారం నారాయణఖేడ్ లోని ఎంపీ సురేష్ శెట్కర్ నివాస గృహంలో అతిమ్యాల గ్రామానికి చెందిన జంపాడు సంజీవ రెడ్డి కి సీఎం సహాయ నిధి కింద మంజూరైన రూ.18500. చెక్కును నగేష్ శెట్కర్ చేతుల మీదుగా లబ్ది దారూ నికి అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీద బడుగు వర్గాల కోసం ఎన్నో పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిందన్నారు . ఈ కార్యక్రమంలో అతిమ్యాల గ్రామ సర్పంచ్ విద్యా సాగర్ రెడ్డి,విశ్వనాథం,జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కొండాపూర్ డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీ లోకి భారీ ఎత్తున చేరికలు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

కొండాపూర్ డివిజన్ లో బి ఆర్ ఎస్ పార్టీలోకి శేరిలింగంపల్లి నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు మిద్దెల మల్లారెడ్డి, అల్లాద్దీన్ పటేల్, గంగారాం సంగారెడ్డి ల ఆధ్వర్యంలో కొండాపూర్ బి బ్లాక్ లోని లావణ్య, సంధ్య, కమల, లక్ష్మి, షిరిన్ బేగం, పావని, పద్మ ,సరిత, రూప, సల్మాన్, దశరత్ చారీ, షాబోద్దీన్ షబ్బీర్ లు పార్టీ కండువా కప్పుకోవడం జరిగింది వారికీ ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతూ బి ఆర్ ఎస్ పార్టీ లో చేరడం పై కృతజ్ఞతలు తెలిపిన మిద్దెల మల్లారెడ్డి మాట్లాడుతూ.. పల్లె నుండి పట్టణం వరకు కేసీఆర్ సారు కారు ప్రభుత్వం రావాలని కోరుతున్నారని ప్రజల ఆకాంక్ష అని ఆయన తెలిపారు.




## పెగ్గర్ల అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం ఏఎల్ఎమ్ఎస్సీ మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమది బేగం మాట్లాడుతూ పెగ్గర్ల గ్రామంలో అంగన్వాడి హెల్పర్ గా సేవలందించిన కుంటాల లక్ష్మి సర్పంచిగా ఎన్నిక కావడం చాలా ఆనందంగా ఉంది అన్నారు గ్రామ ప్రథమ పౌరురాలుగా తమ సేవలు గ్రామానికి అంగన్వాడీ కేంద్రానికి అంది ఇవ్వాలని చెప్పడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుంటాల లక్ష్మి మాట్లాడుతూ గర్భిణి బాలింతలు కేంద్రానికి వచ్చి సంపూర్ణ భోజనం తీసుకోవాలని చెప్పడం జరిగింది అనంతరం అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు స్రవంతి, అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్స్, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.



## టెక్రియాల్ యూత్ సభ్యులకు వాలీబాల్ కిట్ అందజేత

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో 13 వ వార్డ్ టెక్రియాల్ లో యువకులకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి వాలీబాల్ కిట్ అందజేశారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడుతాయని అన్నారు. నిత్యం క్రీడల్లో పాల్గొనటం వల్ల శారీరకంగా దేహదారుద్యం పెరుగుతుందని తెలిపారు.




# మున్సిపల్ ఎన్నికలకు సిద్ధం కండి :సీఎం రేవంత్ రెడ్డి

## - అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగు వేయండి

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్రంలో త్వర లో మున్సిపల్ ఎన్నికలు మొదలుకా నున్నవి బీసీల రిజర్వేషన్ల అంశం తేల్చకుం డానే రేవంత్ రెడ్డి, సర్కార్ మున్సిపల్ ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చకాచకా చేస్తున్నది మార్చిలో వార్షిక పరీక్షలు ఉన్నందున ఆలోపే మునిసిపల్ ఎన్నికలు ముగించాలని యోచిస్తున్న ది, సంక్రాంతి పండుగకు ముందే షెడ్యూల్ ను విడుదల చేసి ఫిబ్రవరిలో ఒకే విడుత లోపోలింగ్ నిర్వహించేలా అడుగులు వేస్తున్నది.ఈ నేపథ్యంలోనే మున్సిప ల్ ఎన్నికలకు సిద్ధం కావాలని మంత్రులకు సిఎం రేవంత్‌రెడ్డి, సూచించారు. ఈ నెల 8న కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం జరుగనున్న నేపథ్యంలో సమావేశంలో చర్చించే అంశాలు, ప్రస్తుతంఅసెంబ్లీలో పలు అంశాలపై జరుగుతున్న చర్చలతో పాటు తాజా రాజకీయాలపై సిఎం రేవంత్‌రెడ్డి, మంగళవారం అసెంబ్లీలోని తన చాంబర్ లో సుమారు అరగంట పాటు మంత్రులు, పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్,తో చర్చించి నట్టుగా సమాచారం. ఈ నేపథ్యంలోనే పలు అంశాలపై మంత్రులకు, పిసిసి అధ్యక్షుడికి సిఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేసినట్టుగా తెలిసింది. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మా ట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో అన్ని స్థానాలను గెలుచుకోవా లని, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించవద్దని, సమర్థవంతులకే టికెట్‌లు కేటాయించాలని సూచించినట్టుగా తెలుస్తుందిఅభ్యర్థుల ఎంపిక విషయంలో ఆచితూచి అడుగు వేయాలని, సర్వేల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయాలని ఆయన పేర్కొన్నట్టుగా తెలిసింది. ఇప్పటికే డిసిసి అధ్యక్షు లను నియమించుకున్నా మని, కానీ, పూర్తిస్థాయిలో జిల్లాల కార్యవర్గాన్ని ప్రకటించలేదని అందులో భాగంగా ఈనెల 08వ తేదీ న జరిగే కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశంలో డిసిసి అధ్యక్షులందరూ పూర్తి స్థాయి కార్యవర్గానికి సంబంధించిన జాబితాను పిసిసి అధ్యక్షుడికి అందిం చాలని సిఎం రేవంత్‌రెడ్డి వారికి సూచించినట్టుగా తెలిసింది. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా అన్ని



బిల్లులతో పాటు కృష్ణా జలాల పంపిణీ, హిల్ట్ పాలసీపై సభ్యులు సమర్థవంతంగా చర్చించారని, ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు దీటుగా సమాధానం ఇచ్చారని సిఎం మంత్రు లను అభినందించినట్టుగా తెలిసింది. దీంతోపాటు కల్వకుంట్ల కవిత మండలిలో మాట్లాడిన వ్యాఖ్యల వల్ల ప్రజల్లో జరుగుతున్న చర్చ గురించి కూడా సిఎం రేవంత్, మంత్రులు చర్చించినట్టుగా సమాచారం. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరపున చేపట్టాల్సిన అంశాలు, వ్యూహాల గురించి సిఎం రేవంత్‌రెడ్డి 8వ తేదీన జరిగే సమావేశంలో ప్రకటిం చనున్నారు.ఈ సమావేశం లో భాగంగా మున్సిపల్ ఎన్నికలు, పార్టీ అభ్యర్థులు, డిసిసి కార్యవ ర్గం తదితర అంశాలకు సంబంధించి అందరి అభిప్రాయాలను సేకరించి ముందుకెళ్లాలని సిఎం రేవంత్‌రెడ్డి, నిర్ణయిం చి నట్టుగా తెలిసింది. ఈ సమావేశంలో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మారుతున్న రాజకీయ పరిణామాలు?

- రాజకీయాల్లో మరో కీలక మలుపు తిరిగే సూచనలు
- రాజకీయ పార్టీ రానుందన్న సంకేతాన్ని బలంగా ఇచ్చిన జాగృతి కవిత
- బీఆర్ఎస్ నేతల మౌనం వెనుక
- అంతరార్థం ఏమిటి?

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాజకీయాల్లో మరో కీలక మలుపు తిరిగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి, రాష్ట్రంలో మరో కొత్త రాజకీయ పార్టీ ఆవిర్భావానికి బీజం పడింది తెలంగాణ జాగృతి అధ్యక్షులు ఎమ్మెల్సీ కవిత త్వరలోనే కొత్త రాజకీయ పార్టీని ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం దాదాపు రాష్ట్ర రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది, వచ్చి అసెంబ్లీ ఎన్నికల్లో కొత్త పార్టీ తరపున పోటీ చేస్తానని ఆమె స్పష్టం చేయడంతో తెలంగాణ రాజకీయ సమీకరణలు మారే అవకాశాలపై విశ్లేషణలు మొదలయ్యాయి.. తెలంగాణ జాగృతిని రాజకీయ వేదికగా కొనసాగిస్తారా?లేక పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారుస్తారా? అనే సందేహాలకు ఆమె ప్రసంగాలు స్పష్టతనిచ్చాయి వచ్చే అసెంబ్లీ ఎన్నికలు తప్పకుండా పోటీ చేస్తానని చెప్పడం ద్వారా కొత్త రాజకీయ పార్టీ రానుందన్న సంకేతాన్ని బలంగా ఇచ్చారు. కవిత కాంగ్రెస్ లో చేరిన ఆశ్చర్య పోనక్కర్లేద ని కాంగ్రెస్ నేత మల్ రెడ్డి రంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఈ చర్చలకు మరింత బలం చేకూరాయి.. ఆయన చేసిన వాక్యాలు రాజకీయ వర్గంలో తీవ్ర చర్చకు దారితీసాయి.. నిన్న మొన్నటి వరకు ఆమె టార్గెట్ హరీశ్‌రావు. అప్పుడప్పుడు కేటీఆర్‌పై అటాక్. మధ్యలో సంతోష్ పై సెటైర్లు. కానీ ఇప్పుడు కవిత అక్క..డైరెక్ట్‌గా గులాబీ బాస్‌పైనే బాణాలు ఎక్కు పెడుతోంది.పెద్ద సార్ టార్గెట్ గానే..ఇంకా చెప్పా లంటే కల్వకుంట్ల ఫ్యామిలీ లక్ష్యంగానే ఆమె రాజకీయ పోరాటం ఉండబోతుంద న్నది చెప్పకనే చెప్పేస్తోంది. కానీ కవిత కామెంట్స్‌పై కల్వకుంట్ల ఫ్యామిలీ నుంచి మాత్రం నో రియాక్షన్. కవిత రోజు రోజుకు డోస్ పెంచుతున్నా బీఆర్ఎస్ కీలక నేతలెవరూ స్పందించడం లేదు. ఇదే ఇప్పుడు కారు పార్టీలో హాట్ టాపిక్‌గా మారు తోంది .కారులో ఉన్నప్పుడే అందరినీ కార్నర్ చేసింది. ఒక్క అధినేతను వదిలిపెట్టి.. హరీశ్, కేటీఆర్, సంతోష్‌ను..వరుసపెట్టి అటాక్ చేస్తూ వచ్చింది కవిత. ఇక బీఆర్ఎస్‌కు, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశాక..ఆమె విమర్శల దాడి ఇంకా ఎక్కువైంది. ఎక్కడిక్లినా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే టార్గెట్ గా ఆరోపణలు చేస్తూ వస్తున్నారు కవిత.బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పేరు నేరుగా తీసుకోక పోయినా ఆయనపై విమర్శలు చేశారు కవిత. శాసనమండలి సాక్షిగా కేసీఆర్ తొమ్మిది న్నరేళ్ల పాలనపై సంచలన ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పాలన అంతా అవినీతి మయం అంటూ పరోక్షంగా కేసీఆర్‌ను కార్నర్ చేసే ప్రయత్నం చేశారు కవిత. తెలంగాణను ఏం ఉద్ధరించామని టీఆర్ ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా మార్చి జాతీయ రాజకీయాలకు వెళ్లారంటూ మండలిలో ఉచ్చరించకూడని భాషతో తండ్రి కేసీఆర్‌ను ప్రశ్నించారామె.



### బీఆర్ఎస్ నేతల మౌనం వెనుక అంతర్యం ఏమిటి?

కవిత వ్యాఖ్యలు, ఆమె చేసిన ఆరోపణలు బీఆర్ఎస్ పార్టీకి ఎంతో కొంత నష్టాన్ని కలిగిస్తాయని బీఆర్ఎస్ నేతలు భావిస్తు న్నారట. ఆమె శాసన మండలిలో కన్నీళ్లు పెట్టుకుని మరీ అధినేత కేసీఆర్ సహా పార్టీపై, తొమ్మిదిన్నరేళ్ల పాలనపై ఆరోపణలు చేయడంపై గులాబీ లీడర్లు ఆందోళన చెందుతున్నారట. కవిత ఇంతలా సీరియస్ కామెం ట్స్ చేసినా..అడ్డగోలు ఆరోపణలు చేస్తున్నా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు ఎందుకు రియాక్ట్ కావడం లేదన్నది బీఆర్ఎస్ నేతలకు, క్యాడర్‌కు అంతుచిక్కడం లేదట.కవిత వ్యాఖ్యలపై పార్టీ నుంచి ఎంత మంది మాట్లాడినా ఆ ముగ్గురిలో ఎవరో ఒకరు స్పందిస్తే ఎఫెక్ట్ వేరేగా ఉంటుందని చర్చించుకుంటు న్నారట. లేకపోతే బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అయోమయా నికి గురయ్యే ప్రమాదం ఉందంటున్నారు. ఇదే సమయంలో కవిత ఆరోప ణలను అధినేత కేసీఆర్ కాకపోయినా కనీసం కేటీఆర్, హరీశ్‌రావు ఖండించకపోతే పార్టీకి నష్టం జరగడంతో పాటు ప్రత్యర్థి రాజకీయ పార్టీలకు అస్త్రాలుగా మారతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంద ట.పార్టీ మహిళా నేతలతో కవితకు కౌంటర్ ఇప్పించినా అది ప్రజల్లోకి వెళ్లదని, కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై ఆమె ఆరోపణలు చేస్తున్నారు కాబట్టి వాళ్లు సమాధానం చెప్తేనే బాగుం టుందన్న ఒపీనియన్స్ వస్తున్నాయట. అయితే కవిత అంతలా ఫ్యామిలీ మెంబర్స్‌ను టార్గెట్ చేస్తున్నా వాళ్లు మౌనంగా ఉండటం వెనుక ఆంతర్యం వేరే ఉందన్న టాక్ వినిపిస్తోంది. కవిత ఎంత కాదనుకున్నా తమ కుటుంబ సభ్యురాలేనని, అధినేత కేసీఆర్ కూతురు కాబట్టి..ఆమె ఎన్ని ఆరోప ణలు చేసినా కేటీఆర్, హరీశ్‌రావు మౌనంగా ఉండాల్సి వస్తోందట.

# చొక్కం రాజును పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- చికిత్సకు ఆర్థిక సహాయం అందజేస్తామని భరోసా

**ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి :**

ఎల్కతుర్తి గ్రామానికి చెందిన చోక్కం రాజు ఇటీవల జరిగిన ప్రమాదంలో కాలుజారి పడిపోవడంతో కాలు విరిగి ప్రస్తుతం తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను పరామర్శించారు ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యంగా ఉండాలని సూచించారు గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు గోడిశాల అర్జున్ గౌడ్ పెరుగు మధు జనగాని ప్రవీణ్ గౌడ్ లు చోక్కం రాజును కలుసుకొని మానవతా దృక్పథంతో తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు చికిత్సకు అవసరమైన ఖర్చులను త్వరలో అందజేస్తామని హామీ ఇచ్చారు ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్ మాట్లాడుతూ చొక్కం రాజు ఎల్కతుర్తి మండల పరిధిలోని ఓ ప్రైవేట్ పెట్రోల్ బంక్‌లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న సమయంలో అనుకోకుండా ప్రమాదం చోటు చేసుకుని తీవ్రంగా గాయపడ్డాడని పేర్కొన్నారు ప్రస్తుతం అతడు నడవలేని పరిస్థితిలో ఉండటంతో చికిత్స అత్యవసరంగా అవసరమైందని అన్నారు చొక్కం రాజుకు తల్లిదండ్రులు భార్యా పిల్లలు ఎవరు లేకపోవడంతో ఒంటరిగా



జీవి స్తున్నాడని ఈ పరిస్థితిలో అతడికి ఆర్థికంగా పెద్ద ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు అందువల్ల రాజకీయాలకు అతీతంగా సమాజంలోని దాతలు స్వచ్ఛంద సంస్థలు మంచిమనసున్న వారు ముందుకు వచ్చి సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు మానవతే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ స్పందించి ఓ నిరుపేద కార్మికుడి జీవితానికి అండగా నిలవాలని వారు పిలుపునిచ్చారు.

# మోడల్ మార్కెట్లో సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయండి

## - సిపిఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

చింతల్ సర్కిల్ కార్యాలయం కోసం ఇబ్బంది పడుతున్న దృష్ట్యా జగద్గిరి గుట్ట లోని మోడల్ మార్కెట్లో మొదటి అంతస్తు ఖాళీగా ఉన్నదని కావున దాంట్లో డిప్యూటీ కమిషనర్ సర్కిల్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ నేడు సిపిఐ ఆధ్వర్యంలో జోనల్ కమిషనర్ లేనందువల్ల కమిషనర్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం లు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు అయినటువంటి సర్కిల్ కార్యాలయాలకు కార్యాలయాలు అందుబాటులో లేకపోవడం బాధాకరమని ప్రభుత్వం అధికారులు,ఉద్యోగులకు కనీస సదుపాయాలు తీర్చకుండా అదరా బాదరగా జోన్లను, సర్కిళ్లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నదని, ఇప్పుడు అధికారులు సర్కిల్ కార్యాలయల ఏర్పాటు కోసం బాధపడుతున్నారని చింతల్ సర్కిల్ ను గాంధీనగర్లో ఏర్పాటు చేయడానికి స్థానికులు వ్యతిరేకిస్తున్నటువంటి సందర్భంగా జగద్గిరిగుట్ట మోడల్ మార్కెట్ లోని మొదటి అంతస్తు అన్ని విధాలుగా ఉపయోగపడుతుందని కావున అధికా




రులు పరిశీలించి సర్కిల్ కార్యాలయాన్ని మోడల్ మార్కెట్లో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు, రాములు కోశాధికారి సదానంద్ శాఖ కార్యదర్శిలు సహదేవరెడ్డి,వెంకటేష్, సాయిలు,నరసింహారెడ్డి,చంద్రయ్య,సుంకిరెడ్డి, కృష్ణ, చేతన్,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ పట్టణ పరిసర మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**దేవరకొండ నీలగిరి వార్త**

మేడారం నుంచి వచ్చాం సమ్మక్క సారక్కలకు బియ్యం పోస్తాం డబ్బులు ఇయ్యండి . అమ్మవారి బొట్టు పెట్టుకోండి అంటూ పళ్లెంలో దేవుడి ఫోటోలు పెట్టుకొని ముగ్గురేసి మహిళలు పట్టణంలోని అన్ని వార్డులను చుట్టేస్తున్నారు. ఇప్పటికే హైదరాబాదులో అమ్మవారి బొట్టు ఇది సారే పోస్తాం డబ్బులు ఇయ్యండి అంటూ మహిళలు ఇంటిలోకి వచ్చి ఒంటరి మహిళలను ఎంచుకొని డబ్బులు అడుగుతూ వారి వద్ద ఉన్న మత్తు పదార్థాలను జల్లి ఒక్కొక్క ప్రాంతంలో బంగారు నగలను దొంగలించిన సంఘటనలు హైదరాబాద్ కేంద్రంగా జరగడంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేయడంతో పోలీసుల అదుపులో ఉన్నారని తెలుస్తుంది. ఇలాంటి వాళ్లు ఎక్కడెక్కడ తిరుగుతున్నారన్న సమాచారం ఇంకా తెలియ రాలేదు. తాజాగా దేవరకొండ పట్టణంలో మగవాళ్ళు లేని ఒంటరి మహిళలే లక్ష్యంగా మేడారం నుంచి వచ్చాం అమ్మవారి బొట్టు పెట్టుకోండి అంటూ అమ్మవారికి సారే పోయాలి కొంత డబ్బు ఇవ్వమని అడగడంతో తనకు తెలియకుండానే పట్టణంలోని ఓ మహిళ 7 వేల రూపాయలు మరొక మహిళ 3వేల రూపాయలు ఇలాగ మరో ఇద్దరి వద్ద 7వేలు, 3 వేలు రూపాయలు వసూలు చేసి జారుకున్నట్లు సమాచారం . వారొచ్చిన ఇంటిలో అన్ని అనుకూలిస్తే వారి వద్ద ఉన్న మత్తు పౌడర్ ను జల్లి బంగారాన్ని సైతం దొంగలించే అవకాశం ఉందని విశ్వసీయ సమాచారం. ఇలాంటి వారిని పట్టణ పరిసర ప్రాంత మహిళలు ముందస్తుగా గుర్తించి ఎవరైనా ఇంటి ముందుకు వచ్చి సమ్మక్క సారక్కలకు బియ్యం పోస్తాం బొట్టు పెట్టుకోండి అని మాయ మాటలు చెప్పి మోసపుచ్చే ప్రయత్నం చేస్తే మహిళలు అప్రమత్తంగా ఉండాలని దేవరకొండ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే దేవరకొండ పట్టణంలో గాంధీ నగర్ లో పలు ఇండ్లలో అడగడంతో ఆ ఇంటి యజమాని ఇంట్లో తన శ్రీమతి లేదని చెప్పడంతో వెనుదిరిగినట్టు తెలుస్తుంది.

**పోలీసులకు సమాచారం అందించాలి సిఐ వెంకట్ రెడ్డి**

ఇలాంటి మోస పూరిత మహిళలు వచ్చినట్లయితే దేవర కొండ పోలీస్ 100



నెంబర్ కు ఫోన్ చేయాలని దేవరకొండ సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు.

# మునగాల ప్రభుత్వ ఆసుపత్రిలో వారం రోజుల పాటు 24 గంటల వైద్య సదుపాయం

- ఈ నెల 11 నుంచి 17 వరకు నిరంతర వైద్య సేవలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని
- మునగాల ప్రాథమిక వైద్యఅధికారిడాక్టర్ రవీందర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

జనవరి 07మునగాల:మండలప్రజలకు శుభవార్త. మునగాల ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ నెల 11 నుంచి 17వ తేదీ వరకు వారం రోజుల పాటు 24 గంటల వైద్య సదుపాయం అందుబాటులో ఉండనుందని ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రవీందర్ తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ వారం రోజుల్లో రోజూ, రాత్రి అనే తేడా లేకుండా వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండి అత్యవసర చికిత్సలు, సాధారణ వైద్య సేవలు, ప్రాథమిక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు చిన్నపాటి అనారోగ్య సమస్యలకే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే వైద్య సేవలు పొందేలా ఈ చర్య ఉపయోగపడుతుందని డాక్టర్ రవీందర్ పేర్కొన్నారు. జ్వరాలు, జలుబు, రక్తపోటు, షుగర్, గర్భిణీ మహిళలకు అవసరమైన పరీక్షలు, అత్యవసర చికిత్సలు ఈ సమయంలో అందిస్తామని తెలిపారు.మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే




ఆసుపత్రికి వచ్చి వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.ప్రజలఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా ఈ 24 గంటల సేవలు అందిస్తున్నామని తెలిపారు.మునగాల ప్రభు త్వ ఆసుపత్రిలో చేపడుతున్న ఈ వారం రోజుల ప్రత్యేక వైద్య సేవల కార్యక్రమం మండల ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండనుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తలసేమియా చిన్నారుల కోసం మెగా రక్తదాన శిబిరం

- యువత రక్త దానానికి ముందుకు రావాలిసీనియర్ సివిల్ జడ్జ్,జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ల సంయుక్త ఆధ్వర్యంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం నిర్వహించనున్న మెగా రక్తదాన శిబిరానికి సంబంధించిన పోస్టర్లను సీనియర్ సివిల్ జడ్జ జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి ఆవిష్కరించడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికారిత సంస్థ కార్యదర్శి నాగరాణి మాట్లాడుతూ యువత రక్త దానానికి ముందుకు రావాలని తల సేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని దానికోసం నిర్వహిస్తున్న ఈ శిబిరానికి ఎక్కువ సంఖ్యలో వచ్చి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని అన్నారు. ఇప్పటికీ రక్తదానం పట్ల అపోహలు ఉన్నాయని రక్త దానం చేసే వారికి ఎన్నో వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయని వివిధ సర్వేలు తెలియజేశారని ఈ విషయాన్ని అవగాహన చేసుకుని రక్తదానానికి ముందుకు రావాలని సూచించారు. ఈ రక్తదాన శిబిరం ఈ నెల 12వ తేదీ సోమవారం లక్ష్మీదేవిగార్డెన్స్ ,నిజాంసాగర్




రోడ్ నందు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒకటి గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ వంచ చంద్రసేన్ రెడ్డి,ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ పుట్ల అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు ఎర్రంచంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్ సమీవుల్లా ఖాన్ లు పాల్గొనడం జరిగింది.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఆలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ బద్ది పోచమ్మ ఆలయంలో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మరియు జిల్లా కలెక్టర్ శ్రీమతి గరీమ అగ్రవాల్ ఆదేశాల మేరకు, సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభం కావడం, అలాగే మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భారీగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో నూతన సీసీ ఫ్లోర్ క్యూలైన్లు చేశారు అవసరమైన అవసరమైన చోటు చలువ పందిర్లు ఆలయ వివిధ ప్రాంతాలలో చూస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ ఎల్. రమాదేవి సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చారు. భక్తులకు సులభంగా దర్శనం కల్పించే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా బుధవారం రోజున ఆలయంలో ప్రత్యేక పారిశుద్ధ్య స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆలయ సానిటేషన్ సిబ్బంది, ఇంజనీరింగ్ సిబ్బంది సమన్వయంతో శుభ్రత పనులు చేపట్టారు ఈ కార్యక్రమంలో డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ జి. అశోక్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ టి. రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు భక్తులకు పరిశుభ్రమైన వాతావరణం, సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు.







# సహాయ నిధి చెక్కును అందించిన - టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బాధితునికి 60-వేల సహాయా నిధి చెక్కును అందించిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నివాసంలో బిక్నూర్ మండలం పెద్దమల్లారెడ్డి గ్రామానికి చెందిన భూపతి సత్తయ్య కుటుంబానికి టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి 60,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో, పిడుగు మమత సాయిబాబా,బండారి శ్రీకాంత్,శ్రీకాంత్, ఉన్నారు..



# హౌసింగ్ శాఖ డిఓ గా - శ్రీనివాస్ ప్రసాద్ బాధ్యతలు

**మార్కాపురం జిల్లాజనవరి 7నీలగిరి వార్తప్రతినిధి.**

మార్కాపురం జిల్లా హౌసింగ్ కార్పొరేషన్ జిల్లా అధికారిగా శ్రీనివాస్ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ హౌసింగ్ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని హౌసింగ్ శాఖ సిబ్బందికి ఆయన ఆదేశాలు జారీ చేశారు. అలాగే నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ గృహాల నిర్మాణం పూర్తి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హౌసింగ్ పథకాల ద్వారా పేదలకు స్వంత ఇంటి కల నెరవేరేలా శాఖ మొత్తం సమన్వయంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా శ్రీనివాస్ ప్రసాద్ తెలియజేశారు.



# వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిసిన వైసిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ని రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం తాడేపల్లి కేంద్ర కార్యాలయంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల తాను అనారోగ్యంగా ఉన్నప్పుడు మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి తనపై చూపించిన ప్రేమ అభిమానం ఎప్పటికీ మరువలేనిదని పద్మనాభం తెలియచేశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ మీరు త్వరగా కోలుకుని ప్రజలలో తిరిగి పార్టీ బలోపేతం కోసం కృషి చెయ్యాలని తెలియచేశారు. ఇదే సందర్భంలో ముద్రగడ పద్మాభం మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి పార్టీ విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి ని కలిసిన వారిలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి ముద్రగడ గిరిబాబు, ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ కురసాల కన్నబాబు, కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర కాపు జేఏసీ మెంబర్ తోట రామకృష్ణ, కాకినాడ జిల్లా ఐటీవింగ్ అధ్యక్షులు గౌతు స్వామి ఉన్నారు.



# పారిశ్రామిక ప్రదర్శనలో అటవీ శాఖ స్టాల్

**హైదరాబాద్,జనవరి7 నీలగిరి వార్త ప్రతినిధి**

నాంపల్లి అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో ఏర్పాటు చేసిన అటవీ శాఖ స్టాల్‌ను తెలంగాణ రాష్ట్ర అటవీశాఖ ప్రధాన అటవీ సంరక్షకులు డా. సువర్ణ బుధవారం ప్రారంభించారు. అటవీలు, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్యం మరియు వన్యప్రాణుల సంరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు తెలంగాణ అటవీ శాఖ చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ప్రదర్శించడమే ఈ స్టాల్ ప్రధాన ఉద్దేశ్యం. ఈ అటవీ శాఖ ప్రదర్శనలో అటవీ సంరక్షణ, వన్యప్రాణి నిర్వహణ, పరిశోధన, సమాజ భాగస్వామ్యం వంటి విభాగాల్లో శాఖ చేపడుతున్న కార్యక్రమాలను సమగ్రంగా చూపిస్తున్నారు. వివిధ నమూనాలు, పోస్టర్లు, సమాచార ఫలకాలు మరియు ఇంటరాక్టివ్ అంశాల ద్వారా అన్ని వయస్సుల సందర్శకులకు అటవీల ప్రాముఖ్యత, పర్యావరణ సమతుల్యతలో వాటి పాత్ర గురించి అవగాహన కల్పించేలా ఏర్పాటు చేశారు. ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ , నెహ్రూ జూలాజికల్ పార్క్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్, అలాగే వెదురు ఉత్పత్తుల విభాగాల ద్వారా ప్రత్యేక స్టాళ్లు ఏర్పాటు చేశారు. ఈ స్టాళ్లలో పరిశోధన కార్యకలాపాలు, వన్యప్రాణి సంరక్షణ చర్యలు, ఈకో టూరిజం కార్యక్రమాలు మరియు అటవీ ఆధారిత జీవనోపాధుల అభివృద్ధిపై సమాచారం అందిస్తున్నారు. వెదురు ఉత్పత్తుల ప్రదర్శన ద్వారా అటవీ ఆధారిత ఉత్పత్తులకు విలువ జోడించడం, అటవీ ప్రాంత ప్రజలకు ఉపాధి కల్పించడం పై శాఖ దృష్టిని తెలియజేస్తోంది. ఈఅఖీఎ ద్వారా తయారైన స్వచ్ఛమైన తేనె విక్రయం ఈ ప్రదర్శనలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. సంరక్షణ సందేశాన్ని సృజనాత్మకంగా అందించేలా ప్రత్యేక ఆకర్షణలు కల్పించారు.

# రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయి

## - గణేష్ ముదిరాజ్

**మియాపూర్ నీలగిరి వార్త:**

రంగవల్లులు మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకత ను వెలికి తీస్తాయనీ మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ అన్నారు.మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలనీ, సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని మక్త లోని లక్ష్మీ వెంకటనగర్ లో గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మహిళలకు రంగువల్లుల పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయనీ,. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.. ఈ పోటీలలో ప్రథమ బహుమతి శిరీష, ద్వితీయ సత్యదేవి, తృతీయ బహుమతి ప్రసన్న లు గెలుచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు, కాలని వాసులు పాల్గొన్నారు.



# జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలి

## - ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు, జనవరి 7 నీలగిరి వార్త :**

జిల్లాలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ శ్రమించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో జిల్లా కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారసింగ్ , ఆర్య వైశ్య కార్పొరేషన్ ఛైర్పర్సన్ కల్వ సుజాత , పార్టీ పరిశీలకులు వినోద్ రెడ్డి , రాంశెట్టి నరేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి పదవుల కోసం అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.పార్టీ కోసం అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పని చేసే వారికి గుర్తింపు ఉంటుందన్నారు. సర్పంచ్ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయం కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆదిభట్ల శ్రీ చైతన్య స్కూల్లో - సంక్రాంతి సంబరాలు

**హయత్ నగర్ నీలగిరి వార్త (జనవరి 7):**

స్థానిక శ్రీ చైతన్య స్కూల్ ఆదిభట్ల బ్రాంచ్ నందు బుధవారం నాడు ముందుగా సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను దిల్సుక్నగర్ శ్రీ చైతన్య స్కూల్ విద్యాసంస్థల జోన్ ఏజీఎం వెంకట్ రెడ్డి గారు మరియు రీజనల్ ఇన్చార్జులు రవీందర్ రెడ్డి, రవితేజ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా భోగి మంటలు విద్యార్థినిలకు ముగ్గులు పోటీలు,పొంగళ్ళు తయారీ,పిండి వంటలు,భోగి పళ్ళు ,గాలిపటాలు ఎగరవేత వివిధ రకాల నృత్యాలు నిర్వహించడం జరిగింది .అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను ఏజీఎం వెంకట్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటర్లు పుల్లారావు, రవికుమార్, రఘు వంశీ ,జితేందర్ శ్రీ చైతన్య పాఠశాల ఆదిభట్ల ప్రిన్సిపల్స్ సతీష్ కుమార్ ,హుస్సేన్ .వైస్ ప్రిన్సిపల్ వాహిని ,చంద్రశేఖర్, డీనులు మహిపాల్ రెడ్డి ,సాయికుమార్. ఇన్చార్జులు మరియు ఏవోలు వెంకటేశం ,ఇస్మాయిల్ .విద్యార్థినీ విద్యార్థులు ,తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ,ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.





# ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తా

## - శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థాన దుకాణాల సముదాయములను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి





**తాండూరు, జనవరి 7 నీలగిరి వార్త :**

ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. బుధవారం తాండూరులోని శ్రీ భావిగి భద్రేశ్వర స్వామి దేవస్థాన దుకాణాల సముదాయములను ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భావిగి భద్రేశ్వర స్వామి దేవాలయం పేరు, ప్రతిష్టలు ఉన్న దేవాలయం అన్నారు. గత పాలకులు చాలా మంది దేవాలయం రూపురేఖలు మారుస్తాం అన్నారు, కానీ ఎవ్వరేమి చేయలేదన్నారు. ఆ రోజు ఓ పెద్దమ్మ చెప్పింది దాసోహంనిర్మించాలని, ఆర్థికంగా ఇబ్బంది ఉన్న, ఒడిదుడుకులు ఉన్న అందరి సహకారంతో ముందుకెళ్ళి దాసోహం నిర్మించాం అని చెప్పారు. మొత్తం 64 షాపులు నిర్మాణం లో ఉన్నాయి. ఈ రోజు 17 షాపులు ప్రారంభించుకోవడం సంతోషం, అతి త్వరలో మిగిలిన వాటిని కూడా పూర్తి చేస్తాం అని హామీ ఇచ్చారు. వేద పాఠశాల ఏర్పాటు చేయాలని సమాజం వారు అడుగుతునారు,అది కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కొంత మంది కాంప్లెక్స్ ప్రారంభోత్సవం కావోద్దు అని హైకోర్టుకు వెళ్ళారు,స్వామి వారి ఆశీర్వాదం సంపూర్ణంగా మనకుంది ఎవ్వరేమి చేయలేరని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. నాడు 7వ గ్యారంటీ గా వ్యాపారస్తులకు ఎవ్వరికి ఇబ్బంది కానివ్వను అని చెప్పాను, నేడు పక్క అమలు చేసి చూపిస్తున్న అని తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి చేస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ కి, కమిటీ సభ్యులకు, వీరశైవ సమాజం వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్ పటేల్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి నా లక్ష్యం అన్నారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దేవాలయ ఈఓ శేఖర్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, నాయకులు రవీందర్ గౌడ్, ఆర్ బస్వరాజ్, పి బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విదేశీ మద్యం సిండికేట్పై భారీగా ఎక్సైజ్ దాడులు 139 నకిలీ మద్యం బాటిళ్ల స్వాధీనం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త ..**

శంషాబాద్ పరిధిలో నకిలీ విదేశీ మద్యం తయారీ-రవాణా చేస్తున్న ముఠాపై జిల్లా టాస్క్ఫోర్స్, ఎక్సైజ్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి భారీగా నకిలీ మద్యం గచ్చిబౌలి ఇందిరానగర్ లో స్వాధీనం చేసుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు నిర్వహించిన ఈ ఆపరేషన్లో మొత్తం 139నకిలీ ఎఫ్ఎల్ బాటిళ్లు, 136 ఖాళీ బాటిళ్లు, మద్యం తయారీలో ఉపయోగించే రసాయనాలు, లేబుళ్లు, మూతలు, ప్యాకింగ్ సామగ్రి, ఫోర్జరీకి సంబంధించిన పరికరాలతో పాటు ఒక కారు, మూడు స్కూటీ వాహనాలను స్వాధీనం చేసుకుని ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితులు గ్లెన్ఫిడిచ్, చివాస్ రీగల్, బ్లూ లేబుల్, విలియం లాసన్ తదితర ప్రముఖ బ్రాండ్ల పేర్లతో నకిలీ మద్యం తయారు చేసి తక్కువ ధరకు విక్రయిస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఈ కేసులో నిందితులపై సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తక్కువ ధరకు విదేశీ మద్యం అంటూ బురిడీ కొట్టించే మోసగాళ్ల వలలో పడకుండా మద్యం ప్రియులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ దాడులు దశరథ డి సి హెచ్ ఆదేశాల మేరకు కృష్ణప్రియ ఈఎస్ శంషాబాద్, శ్రీనివాస్ రెడ్డి ఏ ఈ ఎస్ అద్వర్యంలో డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ శంషాబాద్ టీమ్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి, స్టాఫ్ పక్రుద్దీన్, మల్లేశ్, గణేష్, నెహ్రూ, సాయి తదితరులు పాల్గొన్నారు.



# సూరారం రోడ్డు మధ్యన నాలా పనులకు అడ్డంకిగా మారిన భారీ వృక్షం

- నిద్రావస్థలో జీహెచ్ఎంసి
- ఆటవీశాఖ అధికారులు
- శాఖల సమన్వయ లోపం
- !ట్రాఫిక్ జామ్ తో ఇబ్బందులురెండు నెలలుగా ఆటవీశాఖ అనుమతి కోసం ఎదురు చూపు..

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

జీహెచ్ఎంసి- ఆటవీశాఖ అధికారుల అలసత్వంతో సూరారం నర్సాపూర్ హైవేపై, సూరారం చౌరస్తా లో సుమారు రెండు నెలలుగా నారా పనులు నిలిచి పోయాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. నాలా నిర్మాణానికి అడ్డంకిగా మారిన, భారీ వృక్షం తొలగించే ప్రక్రియకు రెండు శాఖల అనుమతి జాప్యం, ప్రజలకు శాపంగా మారింది.. నిత్యం రద్దీగా ఉండే సూరారం ఎక్స్ రోడ్డు, ఇప్పుడు నరక యాతనగా తయారైంది. ఈ సమస్య నర్సాపూర్ హైవేపై ఉండటంతో పాటు.. అదేచోట సూరారం ఎక్స్ రోడ్డు చౌరస్తా ట్రాఫిక్ సిగ్నల్ కూడా ఉంది.. దీంతో ఉదయం-సాయంత్రం ట్రాఫిక్ జామ్ తో వాహన దారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు..నర్సాపూర్ హైవేలో నాలా పనులకు అడ్డంకిగా మారిన భారీ వృక్షం. ప్రాణాలు పోతేనే పట్టించు కుంటారా..? హైదరాబాద్ నగర శివారులోని జీడిమెట్ల కుత్బుల్లాపూర్ మండలం, సురారం ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు మధన నాలా పనులకు అడ్డంకిగా మారింది.. శాఖల సమన్వయ లేమితో, జటిలమైన సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.. రెండు నెలలుగా నాలా పనులు నిలిచిన ఈసమస్య నర్సాపూర్ హైవేపై ఉండటం, ప్రజలు తీవ్రంగా ఇబ్బందుల పాలవుతున్నారు.. నాలా పనులకు అడ్డుగా ఉన్న ఈ చెట్టును తొలగించడంలో అటవీశాఖ, జీహెచ్ఎంసి శాఖల మధ్య సమన్వయం లేకపోవడంతో పనులు పూర్తిగా నిలిచిపోయాయి.. నిత్యం వేలాది వాహనాలు తిరగే కీలక రహదారిపై ఈ సమస్యకు పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.. ప్రభుత్వ భూ ముల్లో అక్రమ సీసీరోడ్లు, భూదాన్ భూమిలో అక్రమ షెడ్లకు సిఫార్సులు చేసే ప్రముఖ ప్రజాప్రతినిధికి ఈ సమస్య కనిపించక పోవడం విశేషం..చిటికెలో పరిష్కృత మయ్యే సమస్యను రెండు నెలలుగా, ప్రజలను ఇబ్బందుల్లో పెడుతు న్నారు. జీహెచ్ఎంసి పరిధిలో ఉన్నందున ఎనోవోసి ఇస్తేనే, చెట్టును తొలగించేందుకు అనుమతి ఇస్తామని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు ప్రాణాలు పోతేనే పట్టించు కుంటారా..? అంటూ స్థానికులు, వాహన దారులు. ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.. సూరారం చౌరస్తాలో భారీ వృక్షం తొలగింపు ప్రక్రియలో "జీహెచ్ఎంసి- అటవీశాఖ" నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది.. ఫలితంగా ఉదయం, సాయంత్రం భారీ ట్రాఫిక్ జామ్తో, వాహన దారుల మధ్య గొడవలకు దారితీసే పరిస్థితులు నెలకొన్నాయి.. ప్రైవే టు, ప్రభుత్వ ఉద్యోగులు, పాఠశా లలకు వెళ్ళే విద్యార్థులు, స్థానికులు గంటల తరబడి రోడ్లపైనే చిక్కుకు పోతున్నారు..ఈ ప్రమాదకర పరిస్థితి పై సురారం కాలనీకి చెందిన కోలా శ్రీకాంత్ దూలపల్లి అటవీ శాఖ రేంజ్ అధికారి (ఎస్ఆర్) కుమం గళవారం లిఖిత పూర్వక ఫిర్యాదు చేశా రు.. "రోడ్డు పక్కన చెట్టు వల్లన, నాలా పనులు నిలిచిపోగా, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలిపారు... వెంటనే పరిశీలించి, భారీ వృక్షం తొలగింపుకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.. ఇప్పటికే పలుమార్లు




ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని దూలపల్లి ఎస్ఆర్ లక్ష్మణ్ ప్రస్తావించారు. ఒక్క చెట్టు విషయంలోనే రెండు నెలలుగా నిర్ణయం తీసుకోలేని, అధికార యంత్రాంగం, ప్రజా భద్రతపై ఎంతవరకు చిత్తశుద్ధి చూపుతోందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రమాదం జరిగితే, ప్రాణాలు పోతే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు.. అధికారులు ఇదే నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తే రోడ్డుపై బైటాయించి ధర్నాలు చేపడుతామని ప్రజలు హెచ్చరించారు.

# ఎ ఎం ఎస్ హై స్కూల్లో ప్రీ-ప్రైమరీ డే సెలబ్రేషన్స్ లో పాల్గొన్న కోలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం 278 డివిజన్ పరిధిలోని ఎ ఎం ఎస్ హై స్కూల్లో నిర్వహించిన ప్రీ-ప్రైమరీ డే సెలబ్రేషన్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ సయ్యద్ రషీద్ గారి ఆహ్వానం మేరకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్నారుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్లో వారు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, మొహమద్ లాయక్, మహేష్, అజయ్, శ్రీనివాసరావు, రవిచారి, సతీష్ బాబు, కామేశ్వరరావు, శైలేష్, రెహానా బేగం తదితరులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.




# క్రీడలకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీఠ

## - కాంగ్రెస్ నేత ఎం.అనిల్ కుమార్ యాదవ్.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

జాతీయ 26 వ ఎస్ క్యూ ఏ వై ఛాంపియన్స్ గచ్చిబౌలి లోని బాలయోగి క్రీడా స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి . తెలంగాణ ఎస్ క్యూ ఏ వై అసోసియేషన్ వారు ఏజీఎస్ ఆఫ్ ఫెడ్రేషన్ ఆఫ్ ఇండియా తో కలిసి ఏర్పాటు చేసిన క్రీడా పోటీల్లో బాల బాలికలు వివిధ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ విచ్చేసి విజేతలకు బహుమతులు అందించారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీఠ వేసి అవసరమైన ప్రతి అంశంలో కూడా అండగా ఉంటూప్రోత్సహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమము లో టీపీసీసీ కార్యదర్శి సామల్ కార్తిక్, యువజన నాయకులు మహేందర్, మహేష్, వినోద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# కర్ల రాజేష్ మృతి పట్ల డాక్టర్లు నిర్లక్ష్యం వహించారు

## - ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జిల్లా ఆరోగ్య కేంద్రం నందు ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రికార్డుల పరిశీలన మరియు హాస్పటల్ సూపర్ డెంట్ ని కలిసి హాస్పిటల్ లో గత నవంబరు 15వ తారీఖున కర్ల రాజేష్ కు జరిగిన వైద్యం ఏ విధంగా జరిగిందని డాక్టర్లతో చర్చించి ఎవరి వల్ల నిర్లక్ష్యం జరిగిందో పూర్తి దర్యాప్తు చేయాలని నిర్లక్ష్యం వహించిన వారిపైన చట్టరీత్యా చర్య తీసుకోవాలని కోరారు. పేద వర్గాలకు వైద్యం కానీ చట్టం కానీ సమానంగా ఉండే పరిస్థితి లేదని దళిత మాదిగ యువకుడు కర్ల రాజేష్ మృతి ముమ్మాటికి పోలీసుల చిత్రహింసలతో పాటు డాక్టర్ల నిర్లక్ష్యమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటివరకు జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నుండి ఎలాంటి స్పందనలేదని వారు బాధ్యత వహించి కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్తులో ఆ నియోజకవర్గంలో మాదిగల సత్తా ఏంటో చూడబోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మెస్ పి జిల్లా





అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ, ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షులు చింత వినయ్ మాదిగ. మాదిగ లాయర్ల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు డప్పుకు మల్లయ్య మాదిగ, మందుల శ్రీనివాస్ మాదిగ, నాయకులు బోడ సునీల్ మాదిగ, ఎర్ర వీరస్వామి మాదిగ, బొజ్జ సైదులు మాదిగ, ములకలపల్లి రవి మాదిగ, మేడి కృష్ణ మాదిగ, ములకలపల్లి మల్లేష్ మాదిగ, కనకయ్య, దాసరి వెంకన్న, కొండేటి గోపి ,దైద శ్రీనివాసు,చెరుకుపల్లి కిరణ్ కుమార్ ,పరిదల సోమయ్య, మొండికత్తి గోపి చంద్, మనోజ్ కుమార్, ములుగురి రాజు తదితరులు పాల్గొన్నారు

# నేరేడు గొమ్ము మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులుగా పులికంటి సుధాకర్

**నేరేడుగోమ్ము దేవరకొండ నీలగిరి వార్త**

నేరేడు గోమ్ము మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులుగా నేరేడు గోమ్ము సర్పంచ్ పులికంటి సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా కేతావత్ బాబు రామ్ నాయక్ ప్రధాన కార్యదర్శిగా బాణావత్ మంజునాథ్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు పులికంటి సుధాకర్ మాట్లాడుతూ నా ఎన్నికలు సహకరించిన సర్పంచులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలోనే నేరేడు గోమ్ము మండలంలోని గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సర్పంచులు గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచులకు అన్ని విధాల సహకరిస్తూ వారి సమస్యలపై ఎప్పటికప్పుడు సమన్వయంగా ఉంటానని వారన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులపై గ్రామాలలో మరిన్ని బరువు బాధ్యతలు పెరిగాయని తెలంగాణ, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఆశీర్వాదంతో గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మాజీ ఎంపిటిసి గిరి యాదయ్య వారితోపాటు ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు ఉన్నారు.



# సుధాబ్యాంకు ఆధ్వర్యంలో ఘనంగా - త్యాగరాజ ఆరాధన ఉత్సవాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సంగీతమే పరబ్రహ్మ స్వరూపమని నిరూపించిన మహనీయుడు త్యాగరాజ స్వామి అని సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ అన్నారు. బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని త్రివేణి ఫంక్షన్ హాల్‌లో సుధా బ్యాంకు ఆధ్వర్యంలో జరిగిన త్యాగరాజ ఉత్సవాలను ప్రారంభించి మాట్లాడారు. సంగీత త్రిమూర్తులలో ఒకరైన త్యాగరాజ జీవితం ఆదర్శనీయమన్నారు. శ్రీసీతారాము నిపై అపార భక్తి, సంగీతంతో దైవాన్ని చేరవచ్చని నిరూపించిన గొప్ప వాగ్గేయ కారుడని కొనియాడారు. సంగీతమే దైవంగా భావించి వేలాది కీర్తలను రచించి సంగీత ప్రపంచానికి మార్గా నిర్ధేశకం చేశారన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ సినీ సంగీత దర్శకులు మాదవపెద్ది సురేష్‌ను ఘనంగా సన్మానించారు. శాస్త్రీయ సంగీత గాత్ర కచేరి ఎస్పీ కౌశిక్ కళ్యాణ్ బృందం చే పాడిన గాత్ర కచేరి పలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మారుతి విద్యాసంస్థల విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు అలరించాయి. తనను సూర్యాపేట కు ఆహ్వానించి సన్మానం చేసిన సుధాబ్యాంకు యాజమాన్యం కు మాధవపెద్ది సురేష్ ధన్యావాదములు తెలిపారు. అంతకు ముందు సుధా బ్యాంకు నుంచి త్యాగరాజ చిత్రపటంకు నివాళులర్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులగం చిన్నారాయణ, ఎండీ పెద్దిరెడ్డి గణేష్ , బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ , మీలా సందీప్,సుజాత ,భోనగిరి భాస్కర్, అప్పం శ్రీనివాస రావు, శారద, పెద్దిరెడ్డి రాజా,







పటేల్ నర్సింహారెడ్డి, శ్రవణ్ ,బొలిశెట్టి మధు, వెంకట్ రెడ్డి, తోట శ్యాంప్ర సాద్, అంజన్ ప్రసాద్, మిర్యాల సుధాకర్, రాచకొండ శ్రీను, కొత్త ఆంజనేయులు, గుండా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ

**నీలగిరి వార్త గరిడేపల్లి..**

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ నూతన క్యాలెండర్ ను సోమవారం ఆయన ఆవిష్కరించారు ఈ సందర్భంగా రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ మాట్లాడుతూ మంత్రి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని అన్నారు ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్తూ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి. నరసయ్య మాజీ ఎంపీటీసీ బాల్దూరి సందీప్ మాజీ సర్పంచ్ కడప దేవధానం గుండు అశోక్ పేర బోయిన వెంకటేశ్వర్లు లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నందమూరి తారక రామారావు ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**- ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ,కు ఘనసన్మానం**

**- ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు మాదిగ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

జనవరి 07మునగాల:ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ కోదాడ డివిజన్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు మాదిగ,ఆధ్వర్యంలో సినీ నటుడు నందమూరి తారక రామా రావు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ నియోజకవర్గ టిడిపి పార్టీ మాజీ నియోజకవర్గ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్, మునగాల మండలం సామాజిక సేవకర్త నరసింహపురం గ్రామసర్పంచ్ డా.వేమూరి సత్యనారాయణ లు పాల్గొని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మును ముందు జూనియర్ ఎన్టీ రామారావు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని.అలాగే భవిష్యత్తులో మీరు చేసే కార్యక్రమాలకు మేము అండగా ఉంటామని. యువత సామాజిక సేవ దృక్పథంతో ముందుకు వెళ్లాలని.అభిమాన నటుడి పేరుమీద వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించి మిగిలిన వారికి ఆదర్శంగా నిలవాలని కోరుతూ అన్నారు. తదుపరి ఇటీవల నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన వేమూరి సత్యనారాయణ ను ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కోదాడ టౌన్ మాజీ అధ్యక్షులు జనపనేని కృష్ణారావు, కోదాడ పట్టణ టిడిపి పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గవాని శ్రీనివాసరావు, మరియు కోదాడ మండల ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు బండ్ల దాసు, మునగాల మండల అధ్యక్షులు మెడిసిన్ మెట్ల నవీన్, కోదాడ మండలం ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రవీణ్ చౌదరి, రంగారావు,నాగుల్ మీరా, ఎస్. కెజానీ పాషా,పి.గోపి,అశోక్,శివ, నవీన్, అరవింద్,నరేష్,గోపి,ఎస్.కె ఖాజా,లోకేష్ తదితరులు అభిమాన యువకులు పెద్దలు పాల్గొన్నారు.





# ఘనంగా సాప్ మెడికల్ చైర్మన్ డాక్టర్ - నియాజ్ ఖాన్ జన్మదిన వేడుకలు

**మిర్యాలగూడ/ జనవరి 7/ నీలగిరి వార్త**

మిర్యాలగూడలో ఏరియా హాస్పిటల్ లోని డయాలసిస్ సెంటర్లో సాప్ మెడికల్ డైరెక్టర్ & చైర్మన్ డాక్టర్ నియాజ్ ఖాన్ జన్మదిన వేడుకలను సెంటర్ ఇంచార్జి పాల్వాయి రాంబాబు, స్టాప్ నడుమ కేక్ కట్ చేసి ఫ్రూట్స్, బ్రెడ్లు పేషెంట్లకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ రాంబాబు మాట్లాడుతూ నియాజ్ ఖాన్ జన్మదినం అంటే పండుగ లాంటిది ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టెక్నీషియన్స్ శోభన్, పాండు, శిరీష,అలేఖ్య మధు, మంజు, వేణు, శివ, పవన్,సెంటర్ ఎగ్జిక్యూటివ్స్ షఫీ, షకీల్ తదితరులు పాల్గొన్నారు.




# కలకోవప్రాథమికఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో

**- నూతన ఎన్నికైన సర్పంచ్ మండవ వెంకటాద్రి, ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం - గౌడ్, లను సన్మానించిన ప్రాథమిక ఆరోగ్య వైద్య బృందం"నూతన పాలకవర్గాన్ని""అసంపూర్తిగఆగిపోయిన పల్లె దావకాన బిల్డింగ్ పనులను" ప్రారంభించాలని కోరిన" డాక్టర్ వినయ్ కుమార్ వైద్య బృందం"**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

జనవరి 07 మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి, ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, లను స్థానిక కలకోవ ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది,ఈకార్యక్రమానికి రేపాల ప్రాథమిక వైద్యశాల డాక్టర్ వినయ్ కుమార్, ఏఎన్ఎం నాగమణి, నరసమ్మ, ఆశావర్కర్లు కందుకూరి మరియమ్మ, దొంతగాని నాగమణి, పాల్గొని ఘనంగా సన్మానించారు, అనంతరం అసంపూర్తిగా ఆగిపోయిన పల్లెదావకాన బిల్డింగ్ ను,పరిశీలించి, పనులు వెంటనే ప్రారంభించాలని, డాక్టర్ వినయ్ కుమార్,ప్రాథమిఆరోగ్య ఉపకేంద్రం వైద్యసిబ్బంది, గ్రామపంచాయ తీపాలకవర్గం దృష్టికి తీసుకెళ్లారు, సాధ్యమై నంత వరకు,త్వరలోనే పల్లె దావకాన బిల్డింగు పనులను పూర్తి చేయాలని,ఈసందర్భంగా పాలకవర్గానికి విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగారి సైదులు,5వవార్డ్ మెంబర్ సిద్దుల వీరయ్య, మాజీ సర్పంచ్ చిర్రా శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పనస శంకర్, బెల్లంకొండ మోహన్ రావు,తదితరులు పాల్గొన్నారు.







# టీ.ఎస్.యు.టి.ఎఫ్.నూతన క్యాలెండర్ డైరీ ని ఆవిష్కరించిన మండల విద్యాధికారి - పిడతల వెంకటేశ్వర్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

జనవరి 07 మునగాల:మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నందు, నూతనంగా ఏర్పాటు చేసిన 2026, టీ.ఎస్.యు.టి.ఎఫ్. క్యాలెండర్, డైరీ ని మునగాల మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మునగాల మండల అధ్యక్షులు ఎండి అబ్దుల్ సత్తార్, మండల ప్రధాన కార్యదర్శి వై విక్రమ్ రెడ్డి, సీనియర్ నాయకులు గోవర్ధన్, ఉపాధ్యాయులు అంజన్ రెడ్డి, శ్రీనివాస్, గంగాభవాని, తదితరులు పాల్గొన్నారు.



# జనవరి 11నుంచి హజరత్ మాషూక్ -ఎ-రబ్బాని 470వ దర్గా ఉత్సవాలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఈ నెల 11, 12, 13 తేదీల్లో వరంగల్ నగరంలోని కరీమాబాద్ ప్రాంతంలో ఉన్న హజరత్ మాషూక్-ఎ-రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాషూక్-ఎ-రబ్బాని దర్గాలో ఉత్సవాల గోడపత్రికను ఆయన ఆవిష్కరించారు. నవీద్ బాబా తెలిపిన ప్రకారం, జనవరి 11వ తేదీ సాయంత్రం 5 గంటలకు దర్గా పీఠాధిపతి నివాసంలో ఫాతిమాతో ఉరుఫ్ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 12వ తేదీన రాత్రి 9 గంటలకు సందల్ సాని ప్రత్యేక వేడుకలు నిర్వహించనున్నారు. 13వ తేదీన ఖురాన్ పఠనం అనంతరం హజ్రత్ సయ్యద్ షా హైదర్ ఇల్లాలుద్దీన్ ఖాద్రి జిలానీకి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచే కాకుండా వివిధ దేశాల నుంచి సుమారు 10 లక్షల మంది భక్తులు హాజరవుతారని ఆయన తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో పాటు జిల్లా అధికారులు సమన్వయంతో అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నారని వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హజరత్ మాషూక్-ఎ-రబ్బాని 470వ దర్గా ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా పీఠాధిపతి నవీద్ బాబా కోరారు.




# వున్నం అచ్చమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిన BRS పార్టీ వర్కింగ్ - ప్రెసిడెంట్ కేటీఆర్

నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం.

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం లో దీ=ూ పార్టీ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య మాతృమూర్తి అచ్చమ్మ మరణించడం తో ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు దీ=ూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. అనంతరం ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పారు.దీ=ూ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉంటామని ఆయన తెలిపారు.కేటీఆర్ తో పాటు పరామర్శ లో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర,మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్,మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.



# హన్మకొండ డీసీసి గా ప్రమాణ స్వీకారం చేసిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి కి

- శుభాకాంక్షలు తెలిపిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

బుధవారం హనుమకొండ లోని డిసిసి భవన్ లో జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,తెలంగాణ ప్రభుత్వ సలహాదారు ప్రజా వ్యవహారాలు వేం నరేందర్ రెడ్డి , మంత్రులు ధనసరి సీతక్క , ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.





# ఆటో కార్మికులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జీవన భృతి సంవత్సరానికి 12,000 తక్షణమే అమలు చేయాలని

- వరంగల్ జిల్లా మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తాటికాయల రత్నం . అధ్యక్షతన వరంగల్ తహసిల్దార్ కార్యాలయం ముందు ఆటో కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో ఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి జిల్లా అధ్యక్షులు సుంచు జగదీశ్వర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఆటో కార్మికులకు కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక హక్కులన్నిటిని కాలరాసే విధంగా పెట్టుబడు దారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చి కార్మికులను నూతన బానిసత్వం లోకి నెట్టే విధంగా ముమ్మర ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీ బస్సుల మూలంగా ఆటో కార్మికుల జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు పోషించుకోలేక దుర్భరమైన జీవితాలు గడిస్తున్నారాని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరహాలో ఆటోకార్మికుల బాధలను అర్థం చేసుకొని తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ భృతిని సంవత్సరానికి 12000 రూపాయలు ఇచ్చి సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్ సౌకర్యములు ప్రమాద బీమా సౌకర్యములు కల్పించాలని ఆటోలను ఉచితంగా ఆటో లేని కార్మికునికి అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఇప్పటికే బీజేపీ ప్రభుత్వం రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం ముమ్మర ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా




నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు ధర్నా కార్యక్రమం అనంతరం ఆటో కార్మికుల సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని డిటి సుమన్ కి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆటో ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎండి.మహబూబ్ పాషా ఏ ఐ సి టియు జిల్లా ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ ఎస్ డి.బాబా ఎండి. ఇర్ఫాన్ ఏం డి .హామీద్ ఎండి. రహమతుల్లా జన్ను. చిరంజీవి ఎస్ కే.అజీమ్ ఎండి.అమిత్ ఎస్డి అన్వర్. ఎండి.జాగిశీర్ ఎండి మొగోల్బేగ్. ఎండి. గౌస్ కే.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లో వివిధ అభివృద్ధి కార్యక్రమాల సమీక్ష సమావేశం






వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

హన్మకొండ లోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయం (ఐ డి ఓ సి)లోని సమావేశ మందిరం లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొని ఇందిరమ్మ ఇండ్లు, 2బీహెచ్ కె గృహాలు, భూ భారతి, యూరియా, ధాన్య సేకరణ, ఎయిర్ పోర్ట్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్ రింగ్ రోడ్డు, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, భద్రకాళి మాడవీధులు, సూపర్ స్పెషాలిటి హాస్పిటల్, వరద నివారణ పనులు తదితర అంశాలపై సమీక్షిస్తున్న ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జి, మంత్రి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ సమీక్ష సమావేశం లో ముఖ్య మంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, లోక్ సభ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య,నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి,కే ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, మురళీ నాయక్, గండ్ర సత్యనారాయణ, పల్లా రాజేశ్వర్ రెడ్డి కుడా చైర్మెన్ ఇనుగాల వెంకట్రామి రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ పిడి విపి.గౌతం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధి లోని కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,స్నేహ శబరిష్, రాహుల్, షేక్ రిజ్వాన్ బాషా, అద్వైత్ కుమార్, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని మాడవీధుల అభివృద్ధి పనులను పరిశీలించిన

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ఓరుగల్లు ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయంలో జరుగుతున్న మాడవీధుల అభివృద్ధి పనులను బుధవారం సాయంత్రం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యేలు, మేయర్, జిల్లా కలెక్టర్లు, అధికారులతో కలిసి పరిశీలించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి .అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు.



# రాష్ట్ర అధ్యక్షుడి పర్యటన విజయవంతం చేద్దాం

- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.




ఈనెల 8న వరంగల్ జిల్లాలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు గారి పర్యటన.స్వాగత ర్యాలీ పర్యటనను విజయవంతం చేద్దాం .భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచందర్ రావు ఈ నెల జనవరి 8, 2026న వరంగల్ జిల్లాలో పర్యటించనున్న సందర్భంగా బుధవారం వరంగల్ నగర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా నాయకులకు కార్యకర్తలను ఉద్దేశించి బీజేపీని బలోపేతం చేసే దిశగా ప్రజా సమస్యలపై పోరాటాన్ని ఉధృతం చేసే లక్ష్యంతో రాష్ట్ర అధ్యక్షులు జిల్లా పర్యటనకు వస్తున్నారు . ఈ పర్యటన జిల్లా పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్న.పార్టీ పటిష్టత భవిష్యత్ కార్యాచరణపై రాష్ట్ర అధ్యక్షులు స్థానిక నాయకులతో కార్యకర్తలతో సమావేశమవుతారు.జిల్లాలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులు మరియు ప్రజా సమస్యలపై దిశానిర్దేశం చేస్తారు.జనవరి 8వ తేదీన జిల్లాకు చేరుకోనున్న రామచందర్ రావు గారికి పార్టీ శ్రేణులు వరంగల్ చౌరస్తా నుండి బైక్ ర్యాలీ ద్వార రాజశ్రీ గార్డెన్ వరకు భారీ ఎత్తున ఘన స్వాగతం పలుకుతున్నట్లు అన్నారు.వరంగల్ జిల్లాలోని బీజేపీ నాయకులు, శక్తి కేంద్రాల ఇన్చార్జీలు, బూత్ స్థాయి కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పార్టీ అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి రాష్ట్ర అధ్యక్షుల పర్యటనను అత్యంత విజయవంతం చేయాలని “రాష్ట్ర అధ్యక్షుల రాక జిల్లా బీజేపీ చరిత్రలో ఒక మైలురాయిగా నిలవాలని, మన ఐక్యతను చాటి చెప్పదామని తెలిపారు.

# పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి: బాన్సువాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ...ఫిర్యాదుదారుల పట్ల గౌరవం, బాధ్యత తప్పనిసరి పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సూచనలు...రోల్ కాల్, రికార్డులు, సీసీ కెమెరాల పరిశీలన క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టిలిఆస్తి నేరాల నివారణకు ముందస్తు చర్యలు ప్రజల విశ్వాసం పెంపొందించడమే లక్ష్యం. సిబ్బంది భవిష్యత్, కుటుంబ విలువలపై జిల్లా ఎస్పీ కీలక సూచనలులి...కామారెడ్డి జిల్లాలోని బాన్సువాడ టౌన్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర, ఐపిఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ముందుగా రోల్ కాల్‌ను పరిశీలించి, సిబ్బంది హాజరు, క్రమశిక్షణ, సమయపాలనపై స్పష్టమైన సూచనలు చేశారు.అనంతరం సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ సంవత్సరం వారి వ్యక్తిగత ఆశయాలు ఏమిటో అడిగి తెలుసుకుని,ఎట్టి పరిస్థితుల్లోనూ లోన్ యాప్‌ల ద్వారా రుణాలు తీసుకోరాదని,అలాగే ఆన్‌లైన్ గేమ్స్‌కు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ఆన్‌లైన్ గేమ్స్ కారణంగా పలువురు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొని చివరకు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు జరుగుతున్నాయని పేర్కొంటూ,ఇలాంటి వాటి జోలికి ఎట్టి పరిస్థితుల్లోనూ వెళ్లొద్దని హెచ్చరించారు.అలాగే సిబ్బంది పిల్లలు ప్రస్తుతం ఏమి చేస్తున్నారో అడిగి తెలుసుకుని, వారి మంచి భవిష్యత్తుకు పునాది వేసే విధంగా మనం వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. విధి బాధ్యతల మధ్య సమయాన్ని కేటాయించి, సాధ్యమైనంత వరకు కుటుంబ సభ్యులతో, ముఖ్యంగా పిల్లలతో కలిసి భోజనం చేయాలని, కుటుంబానికి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి పోలీస్ సిబ్బంది శుభ్రమైన యూనిఫారం ధరించి వృత్తి గౌరవాన్ని కాపాడాలని ఆదేశించారు.తదుపరి పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు,రిసెప్షన్, రైటర్ రూమ్‌లను పరిశీలించి,స్టేషన్‌ను పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహించాలని సూచించారు.కేసుల నమోదు,రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా, అన్ని రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని తెలిపారు. స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించి, భద్రత మరింత బలపడేలా అవసరమైన ప్రాంతాల్లో అదనపు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. బాన్సువాడ పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితిని, ట్రాఫిక్ పాయింట్లను జిల్లా ఎస్పీ




పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులు, ఫిర్యాదుదారుల పట్ల బాధ్యతాయుతంగా, గౌరవంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు.ప్రజల సమస్యలను మానవీయ కోణంతో అర్థం చేసుకుని, ఫిర్యాదులపై వేగంగా స్పందించి పరిష్కార దిశగా పనిచేయాలని తెలిపారు. ఈ సూచనలు సిబ్బందికి పూర్తిగా అర్థమయ్యాయా లేదా అనే విషయాన్ని స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఇటీవల జిల్లాలో జరుగుతున్న ఆస్తి సంబంధిత నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,ఇలాంటి దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎస్ఐలు మరియు సిబ్బందికి ఆదేశించారు. నిరంతర పెట్రోలింగ్,గస్తీ, అనుమానితులపై నిఘా ద్వారా నేర నియంత్రణ సాధించి, పోలీస్ శాఖపై ప్రజల్లో విశ్వాసం మరింత పెంపొందించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు.ఈ సంవత్సరం మీరు మీ లక్ష్యాలు, విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జిల్లా ఎస్పీ తెలిపారు.గత సంవత్సరం శాంతి భద్రతల పరిరక్షణ కోసం నిబద్ధతతో విధులు నిర్వహించిన ఫలితంగానే జిల్లాలో నేరాలు,దొంగతనాలు తగ్గించగలిగామని అన్నారు. ఈ విజయానికి కారణమైన మీ సమిష్టి కృషిని ప్రశంసిస్తూ, సిబ్బంది అందరినీ జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ విట్టల్ రెడ్డి బాన్సువాడ టౌన్ సీఐ శ్రీధర్, బాన్సువాడ రూరల్ ఇన్స్పెక్టర్ తిరుపయ్య పాటు సంబంధిత పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేవునిపల్లిలో బిఆర్ఎస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో చేరారు

- సురేష్ షెట్కర్ షబ్బీర్ అలీ కాంగ్రెస్ పార్టీ కండువలు కప్పి స్వాగతం పలికారు...- కామారెడ్డి మున్సిపల్ ఎలక్షన్లలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి...

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త**

కామారెడ్డి జిల్లా 7-012026దేవన్‌పల్లి వార్డుల నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు కామారెడ్డి పట్టణం దేవన్‌పల్లి పరిధిలోని వార్డ్ నంబర్లు 9, 10, 11, 12, 34, 35 నుంచి భారీ సంఖ్యలో బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో బీజేపీ యువమోర్చా (బీజేవైఎం) జిల్లా మాజీ జనరల్ సెక్రటరీ నీలం చంద్రశేఖర్ తోపాటు బిజెపి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ గారు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆత్మీయంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,ప్రజల సంక్షమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షమ పథకాలు వేగవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని పేర్కొన్నారు.రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్, మహిళలకు మహాలక్ష్మ పథకం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి కార్యక్రమాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుందని అన్నారు. గత ప్రభుత్వాల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, వాటికి ప్రత్యామ్నాయంగా ప్రజా సంక్షమ పాలనను అందించేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు.కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, రహదారులు, మౌలిక వసతులు, విద్యా-వైద్య రంగాల్లో గణనీయమైన పురోగతి కనిపిస్తోందని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలు నచ్చి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌లో చేరడం ఆనందకరమని, ఇది ప్రజల విశ్వాసానికి నిదర్శనమని షబ్బీర్ అలీ అన్నారు.అనంతరం పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షట్కార్ మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షన నిలబడే పార్టీ అని అన్నారు.కేంద్ర, రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పాలనలోనే నిజమైన అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి కొత్తగా చేరిన ప్రతి కార్యకర్త కృషి కీలకమని చెప్పారు.రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా ప్రజల కోసం పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతి నిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# అంగరంగ వైభవంగా జరిగిన సంకష్టహర చతుర్థి

- వినాయకుడికి వివిధ రకాల పువ్వులు పండ్లు పాలతో అభిషేకం
- భక్తులతో సందడిగా మారిన సంకష్టహర వినాయకుడు
- 20,000 వరకు భక్తులు పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు
- భక్తులకుఅన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు
- భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేశారు

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీలగిరి వార్త...**

గురువరేణ్యులు వే.మూ,బ్ర.శ్రీ గంగవరం విజయాంజనేయ శర్మ గురుదంపతుల ఆశీస్సులతో ధార్మిక, ఆధ్యాత్మిక భక్తమహాశయులందరికి ఉత్సవ కమిటీ మరియు పురోహితులు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీలో కొలువైన శ్రీ సంకష్టహరమహాగణపతి క్షేత్రములోతేది:06-01-2026 మంగళవారము రాత్రి రెండు గంటల 30 నిమిషాల వరకు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. శ్రీ విశ్వావసు నామ సంవత్సర పౌష్య మాస అంగాం ˇకసంకష్టహరచతుర్థిని పురస్కరించుకొని ఉదయము 6గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు శ్రీ సంకష్టహర మహాగణపతి స్వామి వారి ప్రీత్యర్థం సకల జీవుల శ్రేయస్సును కోరి స్వామి వారికి విశేష ఫలపంచామృ తాభిషేకము, షోడశోప చారపూజ, గణపతి హవనము,మహామంగళనీరాజనము,మంత్రపుష్పము,సామూహిక సంకష్టహరచతుర్థి వ్రతా చరణ,వేదాశీర్వచనము,అభిషేక తీర్థము,అన్నప్రసాద వితరణ ఆలయ కమిటి, శ్రీ భవానీ సమేత తారాగ్రహమండలేశ్వర స్వామిమహిళాసేవాసమితి వారి సంపూర్ణ సహకారముతో అత్యంత ఘనంగా జరిగింది .మంగళవారముతో కూడుకున్న సంకష్టహరచతుర్థి కావడముతో ఉదయము నుండి అర్ధరాత్రి వరకు సుమారు 20వేల పై చిలుకు భక్తాగ్రేసరులు అన్ని రకాల పూజాదిక కార్యక్రమాలలో పాల్గొని శ్రీసంకష్టహరమహాగణపతి స్వామి వారిని దర్శించి అనుగ్రహాశీస్సులు పొందారు.ఈ సందర్భంగా కేవలము మన ప్రాంతానికే పరిమితం కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కోటానుకోట్ల భక్తజనులు మనసంకష్టహరమహాగణపతి క్షేత్రమును కనులారా వీక్షించుటకు ఈ టివి తీర్థయాత్ర ఛానల్ వారు నిన్న ఉదయము నుండి రాత్రి వరకు ఆలయములో జరిగిన విశేష పూజాదిక కార్యక్రమాలను రికార్డింగ్ చేయడమైనది.త్వరలోనే ఈటివి తీర్థయాత్ర కార్యక్రమములో మన సంకష్టహర మహాగణపతి క్షేత్ర వైభవమును ప్రపంచ వ్యాప్తంగా ప్రసారం చేయబోతున్నారు.ఏ రోజు టివి లో వస్తుందో ఆ తేదిని మళ్లీ మీ అందరికి త్వరలోనేతెలియజేస్తాము అని పురోహితులు మరియు ఉత్సాహ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి పాత్రికేయులు మరియు ఛానల్ యాజమాన్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.బ్ర.శ్రీ యజ్ఞం సంపత్కుమార శర్మ,(ప్రధానార్చకులు)సెల్ -88852 99917.ఆలయ కమిటి సభ్యులుసుతారి అంజయ్య (అధ్యక్షులు)బొంబోతుల రవీందర్ గౌడ్ (ప్రధాన కార్యదర్శి)బెల్దె విశ్వనాథం (కోశాధికారి)మరియు కార్యవర్గ సభ్యులుశ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రము,పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము),కామారెడ్డి (జిల్లా & మం),తెలంగాణ.




# జిల్లాలోని గత రెండు రోజులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో - 106 మందికి కోర్టు శిక్షలు

- జిల్లాలో గత రెండు రోజులో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 20 మందికి ఒక రోజు జైలు శిక్షతో పాటు ఒక్కోరికి రూ.1,000 జరిమానా- డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో మరో 86 మందికి రూ.87,000 జరిమానా- మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష మరియు జరిమానా తప్పదు, తస్మాత్ జాగ్రత్త- ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు
- తరచుగా డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడిన వ్యక్తుల డ్రైవింగ్ లైసెన్స్ రద్దుకు సిఫార్సు- రోడ్డు భద్రత నియమాలు పాటిద్దాం! క్షేమంగా ఇంటికి చేరుకుందాం!!
- జిల్లా ఎస్పి శ్రీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లాలో మద్యం సేవించి వాహనం నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలకు ప్రత్యక్షంగానీ, పరోక్షంగానీ ప్రధాన కారణమవుతున్నారు. కొన్నిసార్లు మద్యం సేవించి వాహనం నడిపినవారు స్వయంగా ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతుండగా, ఎన్నో కుటుంబాలు దాని వల్ల రోడ్డున పడుతున్నాయి.ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కామారెడ్డి జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టి, జిల్లా వ్యాప్తంగా నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పట్టుబడిన వాహనదారులను కోర్టులో ప్రవేశపెట్టి, న్యాయమూర్తుల ఎదుట హాజరుచేయడం ద్వారా జైలు శిక్షలు లేదా జరిమానాలు విధించడం జరుగుతోంది. జిల్లాలో గత రేడు రోజులో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో కోర్టు మొత్తం 106 మందికి శిక్షలు విధించింది:కామారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్: 11 మందికి 1 రోజు జైలు శిక్ష (₹1000 జరిమానా ఒక్కోరికి) దేవునిపల్లి పోలీస్ స్టేషన్: 2 మందికి 1 రోజు జైలు శిక్ష (₹1000 జరిమానా ఒక్కోరికి)మాచారెడ్డి పోలీస్ స్టేషన్: 1 వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష (₹1000 జరిమానా ఒక్కోరికి)లి రామారెడ్డి పోలీస్ స్టేషన్: 2 మందికి 1 రోజు జైలు శిక్ష (₹1000 జరిమానా ఒక్కోరికి)లి దోమకొండ పోలీస్ స్టేషన్: 1 వ్యక్తికి 1 రోజు జైలు శిక్ష (₹1000 జరిమానా ఒక్కోరికి)లి తాడ్వాయి పోలీస్ స్టేషన్: : 3 మందికి 1 రోజు జైలు శిక్ష (₹1000 జరిమానా ఒక్కోరికి) జరిమానాల పరంగా, కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 27 కేసులకు రూ.27,000, దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 30 కేసులకు రూ.31,000, మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 5 కేసులకు రూ.5,000, రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో 2 కేసులకు రూ.2,000, బిక్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 07 కేసులకు రూ.7000, దోమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులకు రూ.4,000, బీబీపేట పోలీస్ స్టేషన్ పరిధిలో 3 కేసులకు రూ.3,000, సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 4 కేసులకు రూ.4,000, తాడ్వాయి పోలీస్ స్టేషన్ 3 కేసులకు రూ.3000, రాజంపేట పోలీస్ స్టేషన్ 1కేసులకు రూ.1000 జరిమానాలు విధించబడ్డాయి. జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మొత్తం 106 కేసులు నమోదు కాగా, వాటికి సంబంధించి మొత్తం రూ.1,07,000/- జరిమానాలు విధించబడ్డాయి.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర మాట్లాడుతూ,మీ కుటుంబాన్ని, ఇతరుల ప్రాణాలను దృష్టిలో ఉంచుకొని మద్యం సేవించి వాహనం నడపవద్దు. మీ నిర్లక్ష్యం వల్ల కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు, మరికొందరు వికలాంగులై జీవితాంతం బాధపడుతున్నారు. ఇకనైనా వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపకూడదు. మీరు గమ్యానికి సురక్షితంగా చేరుకోవడమే కామారెడ్డి జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం" అని జిల్లా ఎస్పి తెలిపారు.



# గల్ఫ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు వేములవాడ నియోజకవర్గం కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన వేముల చొక్కాయ్య గల్ఫ్ లో ఇటీవల గుండెపోటుతో మరణించగా వారి మృత దేహనికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ నాగం భూమయ్య సీనియర్ నాయకులు మామిడిపల్లి రవి, భూమ రెడ్డి, కేసరి సాయన్న, వంగ రవీందర్, సంతోష్, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కిరణ్ తదితరులు ఉన్నారు.





# ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన కళాకారులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

మద్దతు తెలిపిన తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రథసారధి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు బుధవారం రోజున ప్రారంభమైన డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు అనుమతితో ఒకరోజు నిరాహార దీక్ష జమ్మికుంట మండలంలోని ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి ఆలయం వద్ద కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు జమ్మికుంట మండలం ఉద్యమ కళాకారుల విభాగం కన్వీనర్ బింగి అశోక్ డాన్సర్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యేల్ల పోశెట్టి ఆదేశానుసారం మేరకు కరీంనగర్ జిల్లా ఉద్యమకారులకు సంఘీభావం ప్రకటించనయినదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎండి ఇస్మాయిల్ గాయకులు ఇజం సాంబయ్య డోలక్ దాసరపు చంద్రమోహన్ డప్పు ఎండి అజ్గర్ గాయకులు కావడి తిరుపతి తదితర కళాకారులు పాల్గొన్నారు.





# మున్సిపల్ ఎన్నికల పై మున్సిపల్ అధికార్లు, వార్డు ఆఫీసర్ బిల్ కలెక్టర్ లతో రివ్యూ మీటింగ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కలెక్టర్ మున్సిపల్ కార్యాలయము లో మున్సిపల్ ఎన్నికల పై మున్సిపల్ అధికార్లు, వార్డు ఆఫీసర్ & బిల్ కలెక్టర్ లతో రివ్యూ మీటింగ్ తీసుకోవడం జరిగినది. ఈ మీటింగ్ లో భాగముగా డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేసిన ఓటరు లిస్ట్ లో అభ్యంతరాలు వచ్చిన వాటిని సవరించి మరియు ఫైనల్ ఓటర్ జాబితా తయారు చేసి రేపు మధ్యాహ్నం 4.00 గంటల వరకు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇట్టి మీటింగ్ లో గౌరవ అడిషనల్ కలెక్టర్ & ప్రత్యేక అధికారి, ఆర్డిఓ మేడం, గ ఎమ్మార్వో, ఇంచార్జీ కమిషనర్, టిపిఓ మరియు కార్యాలయ అధికారులు & సిబ్బంది పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

## లోక బాపురెడ్డిని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపు రెడ్డి తల్లి లోక నరసవ్వ అనారోగ్యంతో తెల్లవారు జామున మృతి చెందడంతో వారిని, వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. ముందుగా లోక నరసవ్వ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి వెంట ఏనుగు మనోహర్ రెడ్డి భూమరెడ్డి రాఘవ రెడ్డి, మామిడిపల్లి రవి సర్పంచులు మహేందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, గంగరాజం, మండల నాయకులు రేవతి, కిరణ్ రావు,పోతు శేఖర్, విద్యాసాగర్ రావు, ప్రతాప్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, శంకర్, రఫీ, వెంకటేశ్వర రావు, రాజేశ్వర్ రెడ్డి నర్సయ్య సత్యం, సాగర్రావు మహేందర్, గోదావరి, కిరణ్, ముజీబ్, నర్సయ్య, సత్యం, తదితరులు ఉన్నారు.





# మున్సిపల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లుల ఆమోదం తర్వాతే ఎన్నికలు జరపాలని పోలాస విజ్ఞప్తి

- పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లకు తూట్లు పొడిచినట్లు మున్సిపల్లో కూడబీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడుస్తే ఊరుకోం
- పొలాస నరేందర్ ఇంచార్జ్ బీసీ సాధికారిత సంఘం ఉత్తర తెలంగాణ జిల్లాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న ప్రభుత్వం,బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలుకు కేంద్రంపై రాజకీయ పోరాటం చేయకుండా,కోర్టుల ద్వార న్యాయపోరాటం బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం పొందకుండానే,జనవరి చివర్లో, ఫిబ్రవరి నెలలో మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూల్, నోటిఫికేషన్ విడుదలకు ప్రభు త్వం ఏర్పాట్లు చేస్తుండడం పట్ల బీసీలపైన ఎపాటి చిత్తశుద్ధి ఉందో బీసీ వర్గాలకు అర్థమౌతుందని పొలాస నరేందర్ బీసీ సాధికారిత సంఘము ఉత్తర తెలంగాణ జిల్లాల ఇంచార్జ్ అన్నారు.అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై మరో మారు చర్చిస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి చర్చించకపోవడంలోని ఆంతర్యమేమిటని,పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడిచినట్లు, మున్సిపల్ ఎన్నికల్లో కూడ ఎట్టి పరిస్థితుల్లో సహించారని,బీసీల ఆగ్రహానికి గురి కాక తప్పదని,రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీ వ్యతిరేకులకు బీసీలు బుద్ధి చెప్పి తీరుతారని నరేందర్ అన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిన ప్రభుత్వం, కనీసం పాత రిజర్వేషన్లు 23 శాతం కూడ కల్పించక కేవలం 17 శాతం మాత్రమే కాల్పించినప్పటికి,బీసీల రాజకీయ చైతన్య ంతో,బీసీల ఐక్యతతో రాష్ట్రంలో 12,733 గ్రామ పంచాయతీలకు గాను,బీసీలకు 2,275 స్థానాలను రిజర్వు చేస్తే, బీసీల ఐక్యతతో, రాజకీయ చైతన్యంతో మొత్తం 5,190 స్థానాలను కైవసం చేసుకొని బీసీలు సత్తా చాటాలని,రాష్ట్రంలో 39.5 శాతం సాధించారని,రాజన్న సిరిసిల్ల జిల్లాలో 260 పంచాయతీలకు గాను 120 పంచాయతీలను గెలుచుకోని 46.15 శాతం సాధించడం బీసీ వర్గాలకు గర్వకారణమన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా మోసం చేసి ఎన్నికలు నిర్వహిస్తే పంచాయతీ ఎన్నికల్లో బీసీలు పట్టుదలతో సాధించిన పలితాలకంటే,కసితో రెట్టింపు ఫలితాలను మున్సిపల్ ఎన్నికల్లో సాధించడం ఖాయమని నరేందర్ అన్నారు.



## బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఆర్. దుశ్యంతల

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్నికల ప్రచారంలో అడ్వొకేట్ ఆర్. దుశ్యంతల దూసుకుపోతోంది. ఇటీవలనే బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికల్లో పోటీ చేయడానికి నామినేషన్ వేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోర్టులలో న్యాయవాదులను కలుస్తూ తనకు మద్దతు తెలపాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తనకు పరిచయస్తుల ద్వారా అడ్వొకేట్స్ వద్దకు స్వయంగా వెళ్లి కలుస్తూ తనను గెలిపిస్తే మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలియజేస్తున్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆమె కోరుతున్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులు పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. స్వయంగా కలువలేని న్యాయవాదులకు ఫోన్ ద్వారా తనకు ఎన్నికల్లో మద్దతు తెలియజేయాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. జూనియర్ అడ్వకెట్స్, మహిళా అడ్వకేట్స్, సినియర్ అడ్వకేట్స్ సమస్యలను బార్ కౌన్సిల్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఒక ఆడబిడ్డగా మీ అందరి అండదండలతో బార్ కౌన్సిల్ సభ్యురాలిగా హైకోర్టు బార్ కౌన్సిల్ లో అడుగుపెట్టేందుకు అవకాశం కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఖమ్మంలో జరిగిన ప్రచారంలో కమరపు మురళి, కమరపు కిరణ్, కమర్తపు రవీందర్ లు అందించిన సహాకారానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఇల్లందులో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమా మహేశ్వర్, ప్రధానకార్యదర్శి జిఆర్బాబు, రాజేశ్వర్ బాబు, ఆనంద్, ఆడపు శివ, వసంతరావు, కార్తిక తదితరులను కలిసి ఆమె మద్దతు కోరారు. అదే విదంగా కొత్తగూడెంలో అడ్వకేట్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, బానుప్రియ, అంబటి రమేష్, డి. సమంత, వి.హరిప్రసాద్, ఎస్.అనుదీప్, ఎం.రమేష్, కె.చిన్ని కృష్ణలను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు. భద్రాచలంలో సీతారామ చంద్రుల దర్శనం తర్వాత భద్రాచలంలో పలివెల సాంబశివరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదానం, జనరల్ సెక్రటరీ శ్రీనివాసాచారిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్. దుశ్యంతల పాల్గొని ఎన్నికల్లో మద్దతు తెలపాలని కోరారు. న్యాయవాదులు అంబేద్కర్, సిహెచ్ నరసింహ, గౌతం, రవితేజ, కార్తిక్, క్రిష్ణమాచారి, కోదాటి శ్రీనివాస్, కె.నవీన్ కుమార్, పి.నాగరాజు, వి.సురేష్ కుమార్, ఎ.సత్యనారాయణ, సంధ్యా, తరుణి, రజని తదితరులను కలిసి ఎన్నికల్లో మొదలి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తనకు సమయాన్ని కేటాయించి మద్దతు తెలియజేసిన అడ్వొకేట్ సోదరులు, సోదరిమణులకు, ఆత్మీయులకు ఈ సందర్భంగా దుశ్యంతల కృతజ్ఞతలు తెలియజేశారు.



## సేవా పథంలో పేరుపల్లి సాయిబాబా విశ్రాంత ఉద్యోగుల సంఘానికి ఫర్నిచర్ వితరణ

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

వ్యాపార రంగంలో రాణిస్తూనే, సామాజిక సేవలో తనదైన ముద్ర వేస్తున్నారు ప్రముఖ వ్యాపారవేత్త, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పేరుపల్లి సాయిబాబా. తాజాగా ఆయన నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయానికి అవసరమైన ఆఫీస్ ఫర్నిచర్ను విరాళంగా అందజేశారు.ఘన సత్కారంఈ సందర్భంగా సంఘం సభ్యులు సాయిబాబా గారిని శాలువాతో ఘనంగా సత్కరించి, వారి సేవా గుణాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు భూపాల్ సర్, కిష్టయ్య సర్, శ్రీనివాస్ సర్, చారి సర్ మరియు విశ్రాంత ఫైర్ మెన్ కిష్టయ్య సర్ తదితరులు పాల్గొన్నారు.నిరంతర సేవా ప్రస్థానంసాయిబాబా గారు కేవలం సంఘానికే కాకుండా, గతంలో కన్నారెడ్డి గ్రామానికి 36 ఎల్.ఈ.డి (రాజుణ) లైట్ల సెట్లను బహుకరించి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములయ్యారు. ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారు.బహుముఖ ప్రజ్ఞాశాలిఇటు వ్యాపార రంగంలో అగ్రగామిగా కొనసాగుతూనే, అటు బీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బహుజన వర్గాల సమస్యలపై పోరాడుతున్నారు. వ్యాపారం, రాజకీయం మరియు సామాజిక సేవ.. ఇలా మూడు రంగాల్లోనూ సమతుల్యత పాటిస్తూ బహుముఖ ప్రజ్ఞాశాలిగా సాయిబాబా గారు ముందుకు సాగడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ముఖ్య అతిథులు/పాల్గొన్నవారు: లి పేరుపల్లి సాయిబాబా (దాత & బీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) లి భూపాల్ సర్ లి కిష్టయ్య సర్ లి శ్రీనివాస్ సర్ లి చారి సర్ లి కిష్టయ్య సర్ (రిటైర్డ్ ఫైర్ మెన్)



# ఒక ముఠాగా ఏర్పడి బెదిరింపులకు పాల్పడలనుకున్న నలుగురు వ్యక్తుల అరెస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వారి వద్ద 9ఎఎ పిస్టల్,05 రౌండ్స్ స్వాధీనం. వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ గీతే రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన తోకల శ్రీకాంత్, దాసరి తిరుపతి, పయ్యలపు గోవర్ధన్ ,జగిత్యాల జిల్లాకు చెందిన మంజరి సురేందర్, అనే నలుగురు వ్యక్తులు ముఠాగా ఏర్పడి జనశక్తి కార్యకలాపాల పేరుతో బెదిరింపులకు గురి చేయడం,డబ్బు వసూలు చేయడం,భూ వివాదాలలో జోక్యం చేసుకోవడం లాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనడానికి ప్రయత్నిస్తున్నరన్న నమ్మదగిన సమాచారం మేరకు తంగళ్లపల్లి గ్రామ శివారులో వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానా స్పదంగా కనిపించిన వీరిని అపి తనిఖీ చేయగా వీరి వద్ద ఒక్కటి 9 ఎఎ పిస్తోల్ 05 రౌండ్స్ ఉండగా వాటిని స్వాధీన పర్చుకొని నలుగురు నిందితులను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు ప్రజలను బెదిరించడం, అక్రమ కార్యకలాపాలకు పాల్పడడం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని, చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు

**నిందితుల యొక్క వివరాలు.1).**

తోకల శ్రీకాంత్ తండ్రి మల్లేశం, 34 సంవత్సరాలు, కులం: గొల్ల, రామన్నపల్లి తంగళ్లపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).2). దాసరి తిరుపతి తండ్రి రాజయ్య, 43 సంవత్సరాలు, కులం:- తేనుగు, ఆటో డ్రైవర్, సారంపల్లి తంగళ్లపల్లి మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా.3). వంజరి సురేందర్ ఏ విశ్వనాథ్ బాదం సూర్య ప్రకాష్ రెడ్డి తండ్రి రాజమల్లు, వయస్సు:- 57 సంవత్సరాలు, కులం: వంజరి కుమ్మరిపల్లె వెల్గటూర్ మండలం, జగిత్యాల జిల్లా (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).4). పయ్యావుల గోవర్ధన్ ఎల్లయ్య, వయస్సు: - 31 సంవత్సరాలు, పెద్దలింగాపూర్ ఇల్లంతకుంట మండలం, రాజన్న సిరిసిల్ల జిల్లా. (గతంలో నిషేధిత జనశక్తి సంస్థతో సంబంధం ఉన్న వ్యక్తి).





## రోడ్డు భద్రతపై మరియు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పట్టణంలో గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో పట్టణ సీఐ నరహరి ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై మరియు ట్రాఫిక్ నిబంధనలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది మరియు రోడ్డు భద్రత నియమాలు పాటించే విధంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది . కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## వేములవాడ గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు కోసం నిధులు మంజూరు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

పలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృషి1 కోటి 40 లక్షలునిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వంఅసెంబ్లీ లో మాట్లాడిన రెండు రోజుల్లోనే నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు,భక్తులు,పర్యాటకులురాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రూ.1 కోటి 40 లక్షల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.వేములవాడకు వచ్చే భక్తులు, పర్యాటకులకు మరింత ఆహ్లాదకరమైన అనుభూతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గత కొంతకాలంగా ప్రభుత్వాన్ని పలు మార్లు కోరారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కూడా గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపగా,రెండు రోజుల క్రితం అసెంబ్లీలో కూడా ఈ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణ రావు త్వరలోనే బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఆ హామీకి అనుగుణంగానే మంగళవారం (+శీ.౯చీశీ. 10, ఙఖ్వస 07/01/2026)గుడి చెరువులో బోటింగ్ సౌకర్యం ఏర్పాటు కోసం రూ.1.40 కోట్ల నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ పత్యేక కార్యదర్శి జయేష్ రంజాన్ అధికారిక ఉత్తర్వులు విడుదల చేసారు..ఈ నిర్ణయంతో వేములవాడ పట్టణ ప్రజలు, ఆలయానికి వచ్చే భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బోటింగ్ ఏర్పాటు ద్వారా పర్యాటక ఆకర్షణ పెరగడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు కూడా మెరుగుపడతాయని వారు అభిప్రాయ పడుతున్నారు. వేముల వాడ పట్టణంలో ఒక వైపు 150 కోట్లతో రాజన్న ఆలయ అభివృద్ధి విస్తరణ,47 కోట్లతో రోడ్డు వెడల్పు పనులు శరవేగంగా జరుగుతున్న నేపథ్యంలో నేడు బోటింగ్ ఏర్పాటు కోసం ప్రభుత్వశీ 1 కోటి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయడంతో వేములవాడ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు..కాగా అసెంబ్లీ లో రాజన్న ఆలయ గుడి చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయాలని కోరిన రెండు రోజుల్లోనే 1 కోటి 40 లక్షల నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి జూపల్లి కృష్ణ రావులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.వేములవాడ అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని విప్ పేర్కొన్నారు.



# ప్రజల అవసరాల మేరకు సౌకర్యాల కల్పన

## - మంత్రి వివేక్ వెంకటస్వామి..





**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

ప్రజల అవసరాల మేరకు సౌకర్యాలు కల్పించి జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం జిల్లాలోని మందమర్రి, రామక్రిష్ణ పూర్, చెన్నూరు పట్టణంలో జరిగిన వివిధ కార్యక్రమాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఉదయం మందమర్రి మండల కేంద్రంలో బస్సుల కార్యచరణను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.పి. ఎ.భాస్కర్, తహసిల్దార్ సతీష్ కుమార్ శర్మ, మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, ఆర్.టి.సి. డి.ఎం. లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ మందమర్రి ప్రాంత ప్రజల సౌకర్యార్థం నూతన బస్సు సర్వీసు ప్రారంభించడం జరిగిందని, బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తూ మందమర్రి ప్రాంతంలో ఇందిరా మహిళా శక్తి పథకం క్రింద స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంక్ మంజూరు చేయడం జరిగిందని, మూడు నెలలలో ప్రారంభించి సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణించేందుకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. మందమర్రి నుండి హైదరాబాద్ కు బస్సు సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, చెన్నూర్ నుండి హైదరాబాద్ కు అన్ని గ్రామాలను అనుసంధానం చేస్తూ 4 బస్సులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, చెన్నూర్ నుండి కాటారం, కాళేశ్వరం వరకు ప్రజల సౌకర్యార్థం బస్సుల ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. చెన్నూరు నియోజకవర్గ పరిధిలో రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొంది పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విద్యార్థులకు పాఠశాల సమయానికి ఇబ్బందులు లేకుండా బస్సుల రవాణాకు సహకరించాలని తెలిపారు. ఆర్థిక అభివృద్ధికి దాదాపు 20వేల కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ, వడ్డీ లేని రుణ సదుపాయాలు కల్పించి ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రామకృష్ణాపూర్ లోని ఆర్. కె.1 ప్రాంతంలో 15 లక్షల రూపాయల 15వ ఆర్థిక సంఘ నిధులతో క్రైస్తవ స్మశాన వాటికలో అంతర్గత రహదారి నిర్మాణం, విశ్రాంతి గది, డ్రెస్సింగ్ రూమ్, ఫెన్సింగ్ ఇతర పనులకు క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ రాజుతో కలిసి శంకుస్థాపన చేశారు. సింగరేణి సి.ఎం.డి ద్వారా మంజూరు చేసుకుని 15 లక్షల రూపాయల వ్యయంతో పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమి ఉన్నట్లయితే నిర్మాణం కొరకు ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో పటిష్టమైన లైటింగ్ వ్యవస్థ కొరకు 40 లక్షల రూపాయల వ్యయంతో నూతన టవర్ వగన్ వెహికల్ ప్రారంభించారు. మున్సిపల్ పరిధిలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లైటింగ్ నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రతిరోజు పర్యవేక్షించాలని తెలిపారు. నియోజకవర్గ పరిధిలో సౌర విద్యుత్ లైట్లను గ్రామాలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని, ఇప్పటి వరకు 30 లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రామకృష్ణాపూర్ ప్రాంతం కొరకు 3 మంజూరు అయ్యాయని తెలిపారు. మున్సిపల్ పరిధిలో లేఅవుట్లను సక్రమంగా చేపట్టి రహదారులు, మురుగు కాలువలు ఏర్పాటు చేసేందుకు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి నివాసానికి నిరంతరాయంగా త్రాగు నీటిని అందించేందుకు క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకం క్రింద 40 కోట్ల రూపాయలతో పనులు చేపట్టడం జరిగిందని, 4 నెలలలో పనులు పూర్తిచేసి త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రామకృష్ణాపూర్ ప్రాంతంలోని ఠాగూర్ స్టేడియంలో కాకా వెంకటస్వామి మెమోరియల్ చేపట్టిన టి 20 లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. 2 సంవత్సరాల క్రితం పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని, ప్రస్తుతం రాష్ట్రస్థాయిలో నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో దాదాపు 500 మందికి పైగా క్రీడాకారులు పాల్గొంటున్నారని తెలిపారు. 17వ తేదీన హైదరాబాద్ లోని జింనా మైదానంలో తుది పోటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో స్టేడియం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, జిల్లాలో స్టేడియం కప్ నిర్వహణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత సమయంలో ప్రజలలో శారీరక శ్రమ తగ్గిందని, తద్వారా అనారోగ్యాలకు గురవుతున్నారని, అంటు వ్యాధులను తట్టుకునే శక్తిని కోల్పోతున్నారని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులైన మధుమేహం, రక్తపోటులకు గురై చిన్న పనులకు అలసిపోతున్నారని తెలిపారు. ఆటలు, క్రీడల ద్వారా ప్రతి ఒక్కరు శారీరక దారుఢ్యం, మానస ఉల్లాసం పొందు తారని,ఆత్మస్థైర్యం పెంపొం దుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలు, స్నేహభావం అలవాడతాయని, పనిలో ఏకాగ్రత పెరుగుతుందని తెలిపారు. క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో గల ఆర్. ఆర్ నగర్ లో 50 లక్షల రూపాయల 15వ పట్టణ ప్రగతి ఆర్థిక సంఘం నిధులతో హిందూ స్మశాన వాటిక, అంతర్గత రహదారి నిర్మాణం, వెయిటింగ్ హాల్, డ్రెస్సింగ్ రూమ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కండేయ నగర్ అంగన్వాడి స్కూల్లో శ్రీమంతం కార్యక్రమం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఐసిడిఎస్ సీడీపీఓ సౌందర్య సూపర్వైజర్ ఆదేశాల మేరకు మార్కండేయనగర్ అంగన్వాడి స్కూల్లో శ్రీమంతం కార్యక్రమం జరిగింది అంగన్వాడి టీచర్ జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లలో చిన్న పిల్లలకు అన్నప్రాసన పుట్టినరోజు వేడుకలు స్త్రీలకు శ్రీమంతాలు మొదలైన కార్యక్రమాలు నిర్వహిస్తామని మరియు పౌష్టికా ఆహారం కలిగిన ఇస్తామని తెలిపారు ఇందులో పాల్గొన్న వాళ్లు పిల్లలు తల్లులు గర్భవతులు బాలింతలు అంగన్వాడీ టీచర్ కే జ్యోతి ఆయమ్మ ఎన్ జ్యోతి పిల్లలు తదితరులు పాల్గొన్నారు.





# చందుర్తి మండల సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన - మాజీ జెడ్పిటిసి నాగం కుమార్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల 19 గ్రామాల సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించిన మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ అన్న మొన్న జరిగిన స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే గెలిచిన ఓడిన పార్టీ బలోపేతం కోసం అందరం కలిసికట్టుగా కృషి చెయ్యాలి అని కోరారు మరియు రానున్న రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు కావచ్చు జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలు కావచ్చు ఏ ఎన్నికైన మనందరం కలిసికట్టుగా ఎవరికి టికెట్ వచ్చినా ప్రతి ఒక్కరిని 100% గెలిపించుకుందామని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు అనంతపల్లి నూతన పాలకవర్గాన్ని సన్మానించిన మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ చందుర్తి మండలం అనంతపల్లి గ్రామ సర్పంచ్ చిలుక బాబు మరియు నూతన పాలకవర్గాన్ని చందుర్తి మాజీ జెడ్పిటిసి నాగం కుమార్ సన్మానం చేశారు ఇచ్చట చందుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతపంటి రామస్వామి మండల కాంగ్రెస్ నాయకులు అనంతపల్లి సర్పంచ్ చిలకబాబు ఉప సర్పంచ్ సలంద్ర సుజాత అనిల్ ఐతం అంజయ్య కంబాల లక్ష్మి మొగ్గయ్య జోగిని పెల్లి ప్రవీణ్ కుమార్ లకు సన్మానం చేశారు మరియు తదితరులు పాల్గొన్నారు.





# రామారెడ్డి మండలంలో సిపిఐ ఘనంగా శతజయంతి వేడుకలు

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కామారెడ్డి జిల్లా కామారెడ్డి మండలం కేంద్రంలో 100 సంవత్సరాల శతజయింతి ఉత్సవాల సందర్భంగా రామారెడ్డి మండలం కేంద్రంలో జండావిష్కరణ. సిపిఐ రామారెడ్డి కార్యదర్శి హైదర్. అనంతరం ఈ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ మాట్లాడుతూ వంద సంవత్సరాల సందర్భంగా చలో ఖమ్మం 18 తేదీ జనవరి 2026 రోజున 5 లక్షలాది మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన అన్నారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నిత్యవసర ధరలు బ్యాంకింగ్ ఎల్ఐసి ఇతర ప్రభుత్వ రంగాలను రైతు చట్టాలను అంబానా ఆదాని కార్పోట్ శక్తులకు అప్పజెప్పడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్ దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.బాలరాజు జిల్లా నాయకులు దేవయ్య ఈశ్వర్ హైదర్ లక్ష్మి శుక్రు బాయ్ రాజా మమ్మద్. షేక్ మదర్. హర్షత్ నర్సింలు. బడే మియా. నరసింహుల శంకర్ . రాజమణి ఈ కార్యక్రమంలో 60 మంది కార్యకర్తలు జెండా ఆవిష్కరణ లో పాల్గొన్నారు.




# గ్రామాభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ శాఖల సమన్వయ సమావేశం

**నీలగిరివార్త ఎల్లారెడ్డిప్రతినిధి**

గ్రామ సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనుల వేగవంతమే లక్ష్యంగా బుధవారం శెట్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమన్వయ సమావేశం ఘనంగా జరిగింది.ముఖ్య అంశాలు: లి అధ్యక్షత: ఈ సమావేశం గ్రామ సర్పంచ్ అట్టెం శ్రీనివాస్ అధ్యక్షతన, ఎంపీడీవో నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది. లి చర్చాంశాలు: గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులు, ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై వివిధ శాఖల అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. గ్రామాభివృద్ధికి అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు సాగాలని నిర్ణయించారు. లి పాల్గొన్న ప్రముఖులు: ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మన్నె బాలయ్యతో పాటు లింగాగౌడ్, రుక్మవ్వ, ఆంజనేయులు, అంజాగాడ్, అశోక్, రాజమణి, పద్మ తదితర ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



# టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ముగ్గుల పోటీలు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**

టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల నిర్వహణ పై మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, కార్య నిర్వాహక అధ్యక్షుడు గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటలకు మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. టీఎన్జీవోల కుటుంబాల మహిళలతో పాటు పరిసర ప్రాంత మహిళలు కూడా పాల్గొనవచ్చని అన్నారు. ప్రథమ బహుమతి రు.3000 ద్వితీయ రు.2000, తృతీయ రు.1000 లు సన్మానంతోపాటు, పిల్లలకు ప్రోత్సాహ బహుమతులు, పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహకాలు ఉంటాయన్నారు. కలెక్టరేట్ రోడ్ లోని హౌసింగ్ సొసైటీ వినాయక మండపం వద్ద పోటీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రంగులు, అలంకరణ వస్తువులు స్వయంగా సమకూర్చుకోవాలని న్యాయ నిర్ణేతలదే తుది నిర్ణయం అని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య, హబీబ్ హుస్సేన్, భూముల రామ్మోహన్, సీపతి బాబురావు, సైండ్ల మొండయ్య, మహిళా బాధ్యులు అరుణ, సునీత, స్వర్ణ, రమాదేవి, పుష్పలత ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి ఊర్లు వెళ్లేవారికి ఎలర్ట్! -క్రైమ్ ఎస్.ఐ. సూర్యప్రకాష్

**విశాఖ/మధురవాడ నీలగిరి వార్త**

గ్రేటర్ విశాఖ పోలీస్ కమీషనరేట్ పీఎంపాలెం పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్.ఐ ఆధ్వర్యంలో స్థానిక ఐటీ సెజ్,హరిత అపార్ట్మెంట్లో బుధవారం సాయంత్రం క్రైమ్ అవేర్నెస్,నేరాల నియంత్రణ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పీఎం పాలెం క్రైమ్ ఎస్.ఐ. ఎస్.సూర్యప్రకాష్ నివాసితులకు పలు కీలక సూచనలు చేశారు. సంక్రాంతి పండుగకు సొంత ఊర్లకు వెళ్లేవారు తమ ఫ్లాట్లలో విలువైన బంగారు ఆభరణాలు,నగదు ఉంచరాదు. వాటిని బ్యాంకు లాకర్లలో లేదా సురక్షిత ప్రాంతాలలో భద్రపరుచుకోవాలని కోరారు. రోడ్లపై ఒంటరిగా వెళ్లే మహిళలు మెడలోని బంగారు గొలుసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.గుర్తు తెలియని వ్యక్తుల పట్ల జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి అపార్ట్మెంట్ కు సీసీ కెమెరాలు ఉండేటట్టు చూడాలని,పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు.



# జగన్ ప్రభుత్వ అభివృద్ధిపై కూటమి ప్రకటనలపై వైసీపీ నేత స్పందన

**మార్కాపురం జిల్లాజనవరి 6 నీలగిరి వార్తప్రతినిధి**

జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధి ఫలాలపై కూటమి ప్రభుత్వం ప్రకటనలు చేసుకుంటోందని వైసీపీ మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ వ్యాఖ్యానించారు. బోగాపురం ఎయిర్పోర్టు నిర్మాణం జగన్ ప్రభుత్వ కాలంలో ప్రారంభమై ముందుకు సాగిందని, అయితే ఆ ఫలితాలను తమవిగా చెప్పుకుంటూ కూటమి ప్రభుత్వం ప్రచారం చేస్తోందని ఆయన అన్నారు.ఇదే విధంగా వెలిగొండ ప్రాజెక్టు విషయంలో కూడా గత ప్రభుత్వంలో జరిగిన పనులను ప్రస్తావించకుండా ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ప్రకటనలు చేస్తోందని పేర్కొన్నారు. జగన్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉందని, అలాగే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏం చేసిందో తెలుసుకోవాలనే ఆసక్తి ప్రజల్లో ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వం తమ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని ఆయన సూచించారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వాలు పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు.మెడికల్ కాలేజీల భవనాల విషయంలో కూడా కొన్ని అపోహలు ప్రచారంలో ఉన్నాయని గౌస్ మోహిద్దీన్ తెలిపారు. జగన్ ప్రభుత్వం హయాంలో మెడికల్ కాలేజీలకు విద్యార్థుల ప్రవేశాలు కొనసాగుతున్నాయని, అందువల్ల భవనాల నిర్మాణాలపై స్పష్టత అవసరమని అభిప్రా యపడ్డారు.వైసీపీ ప్రభుత్వ కాలంలో రెండు సంవత్సరాలు కరోనా కారణంగా ఆర్థిక పరిమితులు ఉన్నప్పటికీ, అభివృద్ధి కార్యక్ర మాలు మరియు సంక్షేమ పథకాలు అమలయ్యాయని, వాటి ప్రభావం నేడు ప్రజలకు కనిపిస్తోందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్ర



మాలను గుర్తించి, వాస్తవాలను ప్రజల ముందు ఉంచాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# పిడబ్ల్యుడి ఓచర్ పేమెంట్ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలి

## - ప్రజా నాయకుడు తోటరాజు

**యానాశీ: జనవరి7 నీలగిరి వార్త**

యానం కేంద్రపాలిత ప్రాంతం. నియోజవర్గ పరిధిలో పిడబ్ల్యుడి గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎఫ్ టి సి ఎల్, (ఓచర్ పేమెంట్) ఉద్యోగులు వెంటనే పర్మినెంట్ చేయాలని యానం ప్రజానాయకుడు తోటరాజు విజ్ఞప్తి చేశారు.వారి న్యాయమైన కోరికలు, ప్రజల ముఖ్యమంత్రిగా పిలవబడే సీఎం రంగస్వామి పిడబ్ల్యుడి ఎఫ్ టి సి ఎల్ ఉద్యోగులను తక్షణమే పర్మినెంట్ చేయాలని తోటరాజు డిమాండ్ చేశారు. పుదుచ్చేరి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న దీక్షకు మద్దతుగా యానం ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. పుదుచ్చేరి సీఎం తన సొంత నియోజకవర్గానికి చెందిన ఉద్యోగులను ఏ విధమైన విధానంతో పర్మినెంట్ చేశారో, అదేవిధంగా యానం ఉద్యోగులకుఅమలు చేసి వారి జీవితాలను బాగు చేయాలన్నారు. సుమారు 126 మంది ఉన్న ఎఫ్ టి సి ఎల్ ఉద్యోగులను ఒకేసారి పర్మినెంట్ చేయాలని వారి జీవితాల్లో చిరస్థాయిగా సీఎం నిలవాలని తోటరాజు కోరారు. దీక్షా శిబిరంలో మద్దతు తెలిపిన వారిలో, కర్రీ పేర్రాజు, పిసింగి బాబి, కోటి మున్న, దండుప్రోలు రామకృష్ణ, పోతుల శివకృష్ణ, బిక్కు, కృష్ణ , బలగం వెంకటేష్, సంగాడి కామేష్ తదితరులు సంఘీభావం తెలిపిన వారిలో ఉన్నారు.




# ఎఫ్ టి సిఎల్ ఆర్ నిరసనకు ఎమ్మెల్యే మద్దతు ప్రభుత్వం న్యాయం చేయాలని విజ్ఞప్తి

**యానాం: జనవరి 7 నీలగిరి వార్త**

యానాం పబ్లిక్ వర్క్ శాఖలో 20 ఏళ్లుగా పుల్టైమ్ క్యాజివల్ లేబరర్స్ (ఎఫ్టీ సిఎల్ఆర్) ఓచర్ పెయిడ్ సిబ్బంది డిమాండ్లపై పుదుచ్చేరి ప్రభుత్వం తక్షణం స్పందించాలని వారి విధులను పర్మినెంట్ చేయాలని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పిడబ్ల్యుడి ఆఫీసు ఎదుట ఎఫ్ఎసిఎల్ఆర్లు చేస్తున్న నిరసనకు ఆయన సంఘీభావం తెలుపుతూ శిబిరంలో వారితో కలిసి పాల్గోన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యానాంలో 120 మంది ఉన్న ఎఫ్టీ సిఎల్ఆర్లు ఎన్నో ఏళ్లుగా తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని ఆవిధంగా పెన్షన్కు అర్హులను చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. పుదుచ్చేరి పిడబ్ల్యుడి కార్యాలయం వద్ద సైతం చేస్తున్న నిరసనకు తాను పూర్తిమద్ధతునిస్తున్నానన్నారు. ఈ సమస్యపై సీఎం రంగసామి, ఎల్జీ కైలాషనాథన్ దృష్టికి తీసుకువెళతానన్నారు. రంగసామి సైతం 2021లో యానాంలో పోటీచేసారని ఆయనకు సైతం ఈ సమస్యపై బాధ్యత ఉందని ఆయన నియోజకవర్గంలో చేసినట్లు ఇక్కడ సైతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగసంఘ నేతలు కర్రి నాగబాబు తదితరులు పాల్గోన్నారు.అర్ధాని, తోటరాజు తదితరుల మద్దతు... ఎఫ్ టీ సిఎల్ఆర్, ఓచర్ పెయిడ్ సిబ్బంది చేస్తున్న నిరసనకు బ్లాక్ కాంగ్రెస్ ఆధ్యక్షుడు అర్ధాని దినేష్, ప్రజానాయకుడు తోటరాజు తదితరులు పాల్గొన్నారు.





# కందుల కూటమి నాయకుల సమన్వయంతో రోడ్డు భద్రత ర్యాలీ

**మార్కాపురం జిల్లాజనవరి 7 నీలగిరి వార్తప్రతినిధి.'**

38వ జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు' ఈ సందర్భంగా పట్టణంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఘనంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎస్వికెపి కళాశాల నుంచి కంభం కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వయంగా బుల్లెట్ బండి నడిపి పాల్గొనడం విశేషంగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. హెల్మెట్ ధరించడం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, మద్యం సేవించి వాహనాలు నడపకపోవడం వంటి అంశాలు ప్రాణాలను కాపాడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఇమ్మడి కాశినాధ్, బీజేపీ నాయకులు. జిల్లా రవాణా శాఖ అధికారి చందన, డీఎస్పీ నాగరాజు, ఎంవీఐ మాధవరావు, సీఐ సుబ్బారావు, ఎస్సైలు సైదుబాబు, అంకమరావు పాల్గొన్నారు. అలాగే మోటారు వాహనదారులు, కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో ర్యాలీలో పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అధికారులు అభిప్రా యపడ్డారు.










# కొవ్వూరు వంతెన పై ప్రైవేట్ ట్రావెల్ బస్సు దగ్ధం





## - డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు సురక్షితం -షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమంటున్న డ్రైవర్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

**కొవ్వూరు :**

ప్రైవేట్ ట్రావెల్ బస్ అగ్నిప్రమాదానికి గురయ్యింది. తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు గామన్ వంతెన టోల్గేట్ సమీపంలో బస్సులో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం అయ్యింది. డ్రైవర్ ముందుగానే మంటలను గుర్తించడంతో ప్రాణ నష్టం జరగలేదు. ఇటీవల రెండునెలల క్రితం కర్నూలు సమీపంలో జరిగిన అగ్నిప్రమాదంలో 20 మంది ప్రయాణికులు మృతిచెందిన విషయం విదితమే. ఆ సంఘటన మరువక ముందే మరో ప్రైవేట్ ట్రావెల్ బస్ అగ్నిప్రమాదానికి గురవడం ఆందోళన కలిగిస్తుందిఖమ్మం నుంచి విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్ఆర్ఆర్ ట్రావెల్ బస్ బుధవారం వేకువ జామున కొవ్వూరు గామన్ వంతెన టోల్గేట్ సమీపానికి వచ్చేసరికి బస్సు లో మంటలు చెలరేగి అగ్నికి ఆహుతయ్యింది. రాత్రి 2.30 గంటల సమీపంలో ఈ ప్రమాదం సంభవించినట్లు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. బస్ సెల్ఫ్ మోటారు వద్ద పొగలు రావడం గుర్తించిన బస్ డ్రైవర్ వెంటనే అప్రమత్తమై సిబ్బందిని, ప్రయాణికులను అప్రమత్తం చేశారు. ప్రమాద సమయం లో బస్ లో ఆరుగురు ప్రయాణికులు, నలుగురు బస్ సిబ్బంది మాత్రమే ఉండడం తో హుటాహుటిన వారిని బస్ నుంచి కిందకు దింపడంతో ప్రాణనష్టం సంభవించలేదు. ప్రమాద విషయం తెలుసుకున్న కొవ్వూరు పట్టణ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అప్పటికే బస్ పూర్తిగా దగ్దం అయ్యింది.తక్కుమంది ప్రయాణికుల వల్లే ప్రమాద తీవ్రత తగ్గింది.... అగ్నిప్రమాదం సంభవించిన సమయంలో బస్సు లో తక్కువమంది ప్రయాణికులు ఉండడంతో వారు సురక్షితంగా బయటపడ్డారని చెబుతున్నారు. బస్సు లో ఎక్కువమంది ప్రయాణికులు ఉంటే ప్రమాద తీవ్రత ఎక్కువ ఉండేదన్న అభిప్రాయం వినిపి స్తుంది. ఘటన స్థలాన్ని కొవ్వూరు డి.ఎస్.పి దేవకుమార్ పట్టణ సిఏ విశ్వం పరిశీలించి ప్రమాద కారణాలు ప్రత్యక్ష సాక్షులను డ్రైవర్ని అడిగి తెలుసుకున్నారు. కొవ్వూరు అగ్రిమాపక అధికారి వేణు మాట్లాడుతూ కరెంట్ షార్క్ సర్క్యూట్ వల్ల ప్రమాదం జరిగిందని సుమారు 80 లక్షల నష్టం జరిగినట్టు అంచనా వేశారు కొంత మంది ప్రయాణికులు లగేజ్ కూడా పూర్తిగా కాలిపోయిందని తెలిపారు ప్రయాణానికి ప్రైవేట్ ట్రావెల్స్ సురక్షితమేనా. ..పండుగ సమయంలో ఇలాంటి ప్రమాదం జరగడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అసలు ప్రైవేట్ ట్రావెల్ బస్సుల్లో ప్రయాణం ఎంతవరకు సురక్షితం అనే ప్రశ్న తలెత్తుతుంది. ట్రావెల్ యాజమానుల అత్యాశ, సాధారణ నిర్వహణ సైతం మరచి డబ్బు సంపాదనే ధ్యేయంగా బస్సులు నడపడం వల్లే ఇలాంటి ప్రమాదాలు సంభవిస్తున్నాయి అన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది. ఇందుకు తగ్గట్టుగా అధికారుల పర్యవేక్షణ, బస్ ఫిట్నెస్ వంటి పూర్తి స్థాయి తనిఖీలు అధికారులు తూ తూ మంత్రంగా నిర్వహించడం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయనేది నిజం. మరికొద్ది రోజుల్లో సంక్రాంతి ఉండడంతో ఎంతో మంది తమ సొంత ఊళ్లకు పయనమవుతున్నారు. ఈ సమయంలో ఇటువంటి ప్రమాదాలు భయాందోళనలకు గురిచేస్తున్నాయి. అసలు ప్రైవేట్ ట్రావెల్స్ సురక్షితమా కాదా అన్న ప్రశ్న తలెత్తుతుంది.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

**తాళ్లపూడి :**

మండలంలో ఆసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తాళ్లపూడి ఎస్సై రామకృష్ణ అన్నారు తాళ్లపూడి గ్రామంలో బుధవారం ప్రధాన కూడలిలో ప్రజలకు ఎస్ఐ రామకృష్ణ పోలీస్ సిబ్బంది తో కలిసి ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ప్రజలకు అవగాహన కల్పించారు తాళ్లపూడి మండలంఇతర గ్రామాలకు సంక్రాంతి సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడవద్దని ప్రచారాన్ని చేపట్టారు.ఎస్సై రామకృష్ణ మాట్లా డుతూ అపరిచితి వ్యక్తులకు ఓటిపి ఆధార్ నెంబరు చెప్పవద్దని ఎటువంటి వాట్సప్ లింకులను ఓపెన్ చేయవద్దని రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి ఒక్కరు ఓవర్ స్పీడ్ తో వాహనాలు నడపరాదని వాహనదారులు హెల్మెట్ పెట్టుకోవాలని కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని దొంగతనాలు ఎక్కువ జరుగుతున్నాయని ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎవరైనా గంజాయి నాటు సారా వికరిస్తే వెంటనే తన దృష్టికి తెలియజేయాలని ఆన్లైన్ బెట్టింగ్ యాప్లో ఎవరో వాడవద్దని దీనివల్ల జీవితాలు పాడైపోతున్నాయని సంక్రాంతి సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు పేకాట జూదం కోడిపందాలు గుండాట ఆన్లైన్ బెట్టింగ్ ఎక్కడా జరగకుండా గ్రామస్తులు బాధ్యత తీసుకోవాలని ఏదైనా సమాచారం ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.






# వాలంటైన్స్ డే రోజు కపుల్ ఫ్రెండ్లీ మూవీ రిలీజ్

టాలీవుడ్ యాక్టర్ సంతోష్ శోభన్ హీరో గా నటిస్తున్న చిత్రం 'కపుల్ ఫ్రెండ్లీ'. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్‌బ్యానర్‌పై తెరకెక్కుతోంది. తెలుగు, తమిళ భాషల్లో తెరకెక్కుతున్న ఈ మూవీ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా మేకర్స్ రిలీజ్ అప్‌డేట్ అందిస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. ఈ మూవీని వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 14న గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. సన్‌లైట్‌లో హీరోహీరోయిన్లు రొమాంటిక్ మూడ్‌లో ఉన్న లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రానికి అజయ్ కుమార్ రాజు పీ కో–ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే లాంచ్ చేసిన టీజర్ మిడిల్ క్లాస్ కష్టాల నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేస్తుంది. టీజర్‌లో నెల్లూరు కుర్రాడైన శివ (సంతోష్ శోభన్) ఇంటీరియర్ డిజైనింగ్ చేస్తూ, సరైన ఉద్యోగం లేక చెన్నైలో కష్టాలు పడుతుంటాడు. ఖర్చుల కోసం బైక్ పూలింగ్(రాపిడో లాంటివి) చేస్తుంటాడు. ఈ క్రమంలోనే ప్రీతి (మానస వారణాసి) అతని బైక్‌లో ప్రయాణిస్తుంది. అలా అనుకోకుండా కలిసిన ఈ ఇద్దరూ ఆ తర్వాత ఎలా ప్రేమలో పడతారు..? ఆ తర్వాత ఏం జరిగింది..? అనే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్ చెప్పకనే చెబుతోంది.




# మా ఇంటి బంగారంతో సమంతపలకరింపు

సమంత అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తోన్న చిత్రం 'మా ఇంటి బంగారం'. దర్శకురాలు మినహా ఇప్పటివరకూ ఎవరూ ఈ సినిమా గురించి ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన అప్‌డేట్‌ను సామ్ షేర్ చేశారు. ఈ సంక్రాంతికి టీజర్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కొత్త పోస్టర్‌ను పంచుకున్న సమంత .. ఆసక్తికర క్యాప్షన్ పెట్టారు. 'మీరు చూస్తా ఉండండి.. మా ఇంటి బంగారం మీ అందరితో కలిసిపోతుంది అంటూ రాశారు. జనవరి 9న ఈ మూవీ టీజర్‌ను విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. దీంతో అభిమానులు సంబర పడుతున్నారు. 'క్వీన్ ఈజ్ బ్యాక్' అని కామెంట్స్ చేస్తున్నారు. 'ఓ బేబీ' తర్వాత సమంత దర్శకురాలు నందిని రెడ్డి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న చిత్రం 'మా ఇంటి బంగారం'. గతేడాది అక్టోబర్ 2న దీని షూటింగ్‌ను ప్రారంభించారు. తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై సమంత నిర్మిస్తున్న రెండో చిత్రమిది. దర్శకుడు రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరి సహ నిర్మాతలు. 1980ల నేపథ్యంలో సాగే క్రైమ్ థ్రిల్లర్ కథతో రూపొందుతున్నట్లు సమాచారం. ఇందులో సమంతతో పాటు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య కీలకపాత్రలో నటిస్తున్నారు. దీనితో పాటు సమంత ప్రస్తుతం 'రక్త్ బ్రహ్మాండ్: ది బ్లడీ కింగ్‌డమ్' లో నటిస్తున్నారు. దర్శకద్వయం రాజ్, డీకే దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఆదిత్యరాయ్ కపూర్, అలీ ఫజల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. పీరియాడిక్ డ్రామాగా ఇది రూపొందుతోంది.




# ఆ రెండు చిత్రాలకు హైకోర్టులో ఊరట

## టిక్కెట్లు పెంచుకునేలా ఉత్తర్వులు

'ది రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల విషయంలో గతంలో సింగిల్ బెంచ్ తీర్పును హైకోర్టు 'పుష్ప2', 'ఓజీ', 'గేమ్ ఛేంజర్', 'అఖండ 2' చిత్రాలకే పరిమితం చేసింది. దీంతో తాజా చిత్రాల నిర్మాతలకు ఊరట లభించినట్లయ్యింది. టికెట్ ధరలు పెంచడానికి వీల్లేదంటూ గతంలో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులను సవాల్ చేస్తూ 'రాజాసాబ్', 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్ర నిర్మాతలు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వులను సస్పెండ్ చేయాలని కోరుతూ వేర్వేరుగా పిటిషన్లు వేశారు. టికెట్ ధరల పెంపు, ప్రత్యేక షోల కోసం హోంశాఖ కార్యదర్శికి దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ఆ విజ్ఞప్తిని పరిశీలించేలా హోంశాఖ కార్యదర్శికి సూచించాలని కోరారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం.. గతంలో ఇచ్చిన తీర్పును ఆ చిత్రాల వరకే పరిమితం చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో ఈ రెండు చిత్రాలకు టికెట్ ధరలు పెంచుకునే అవకాశం లభించింది. మారుతి దర్శకత్వంలో ప్రభాస్ హీరోగా తెరకెక్కిన 'ది రాజాసాబ్' జనవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిరంజీవి హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందిన 'మన శంకరవరప్రసాద్ గారు' జనవరి 12న విడుదల కానుంది. హైకోర్టు ఉత్తర్వులతో 'ది రాజాసాబ్' బుకింగ్స్ ఓపెన్ కానున్నాయి.

# దృశ్యం-3 ఏప్రిల్‌లో విడుదల




మలయాళం నుంచి క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చి దక్షిణాది భాషల్లో సూపర్ క్రేజ్ సంపాదించిన ఫ్రాంచైజీ ప్రాజెక్ట్ దృశ్యం. జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను కట్టిపడేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పుడీ ఫ్రాంచైజీలో అందరినీ మెస్మరైజ్ చేసేందుకు మరోసారి దృశ్యం 3 కూడా వస్తోంది. మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం3 గత సెప్టెంబర్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయింది. తాజా అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ షూటింగ్ పూర్తయింది. ఇక ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రకటన రానే వచ్చింది. దృశ్యం ఎంతోమందిని ప్రభావితం చేస్తూ ఇప్పటికీ క్యూరియాసిటీతో ఎదురుచూసేలా చేస్తున్న సినిమా అని అన్నాడు డైరెక్టర్ జీతూ జోసెఫ్. ఎలాంటి భారీ అంచనాలు పెట్టుకోకుండా చూసే ఫ్రాంచైజీ ఇదని.. దృశ్యం 3ఏప్రిల్ తొలివారంలో మీ ముందుకు వస్తోందని ప్రకటించాడు. మొత్తానికి మూవీ లవర్స్ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న దృశ్యం థర్డ్ పార్టు రిలీజ్‌కు సంబంధించి డైరెక్టర్ జీతూ జోసెఫ్ క్రేజీ వార్తను షేర్ చేసి మూవీ లవర్స్‌తోపాటు అభిమానులను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు.




# ఆగని దురంధర్ దూకుడు

## ఇప్పటికే రు.1240 కోట్లు వసూళ్లు

ధురంధర్ సినిమా బాక్సాఫీసు వద్ద దూసుకెళ్తున్నది. ఆ ఫిల్మ్ కలెక్షన్ల జోరు తగ్గడం లేదు. తాజాగా ఆ ఫిల్మ్ ఓ కొత్త రికార్డు క్రియేట్ చేసింది. అత్యధిక వసూళ్లు చేసిన హిందీ భాష చిత్రంగా ధురంధర్ ఘనత సాధించింది. ఇప్పటి వరకు హిందీ భాషలో ధురంధర్ సినిమా రూ.1240 కోట్లు ఆర్జించినట్లు ఫిల్మ్ మేకర్స్ పేర్కొన్నారు. ఆదిత్య థార్ డైరక్షన్‌లో వచ్చిన ధురంధర్ సినిమా ప్రస్తుతం సంచలనాలు నమోదు చేస్తున్నది. జియో స్టూడియోస్ ప్రకారం ఆ ఫిల్మ్ కేవలం హిందీ భాషలోనే ఇప్పటి వరకు 1240 కోట్లు ఆర్జించింది. భారత్‌లో ఇప్పటి వరకు 968 కోట్లు ఆర్జించింది. ఇక విదేశాల్లో ఆ సినిమాకు 272 కోట్లు వచ్చాయి. దురంధర్ 2 చిత్రాన్ని మాత్రం హిందీతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఆ ఫిల్మ్ ఈ ఏడాది మార్చి 19న రిలీజ్ కానున్నది. అయితే తొలి పార్ట్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్న కారణంగా.. ఆ ఫిల్మ్ సీక్వెల్‌ను పలు ఇతర భారతీయ భాషల్లో రిలీజ్ చేసే ఉద్దేశంతో నిర్మాతలు ఉన్నారు. రిలీజైన తర్వాత ధురంధర్ చిత్రం హిందీ భాషలో పలు రికార్డులు నెలకొల్పింది. కేవలం 16 రోజుల్లోనే ఇండియాలో 500 కోట్లు వసూల్ చేసింది. ఇది బాలీవుడ్‌లో రికార్డు. ఇక ఆ తర్వాత అదే వేగంతో 600, 800, వెయ్యి కోట్ల క్లబ్‌కు చేరుకున్నది.

